Regd No. N. 45 / M 3813

౧౦౨౫౮౦

వెల ఒక అణా

★ గోలకొండ డైరీ

సెప్టెంబర్ ౧౫వ తేదీవరకు అమ్మకానికి సిద్ధమగును, అనేక కొత్త విషయాలు చేర్చినాము. రైతులకు ఖానాని విషయాలు చాలా పెంచినాము. ఉర్దూతో కూడా తేదీలు వ్రాసినాము. క్యాలిండరు కాగితాలధర పెంచినను పెరిగినా డైరీధర ౧౪ అణాలు మాత్రమే. ★

గోలకొండపత్రిక



★ హిందువుల పండుగలు

కర్త సు. ప్రతాపరెడ్డి

౩౦౦ పుటలు ౨౨ పటాలు

వెల ౧ రూ॥ మాత్రమే.

వలయువారు:- మేనేజరు గోలకొండ పత్రిక ★

సంపుటము ౧౬ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషస౦॥ర ఆషాఢ బ॥ ౮ (౧౧-౧౦-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౨౨

యూరోపు మహాయుద్ధము

రష్యాబ్రిటన్ల ఒడంబడిక

మాస్కోలో యీ ఒడంబడికపై సంతకాలు జరిగినవి

లండన్ జూలై ౧౩:-

జర్మనీతో జరుగుచున్న యుద్ధములో బ్రిటిష్ రష్యా ప్రభుత్వములు కలిసి పనిచేయుటకు ముఖ్యము గు ఒక ఒడంబడిక చేసికొనబడినది. యీ ఒడంబడికపై బ్రిటిషు రాయబారి సర్ స్టాఫర్డు క్రిప్సు గారును రష్యావారి తరఫు నుండి వారి విదేశాంగమంత్రి మొలటోవ్ గార్లు సంతకము చేసినారు.

యీ ఒడంబడికలో రెండే షరతులుంగలవు.

(౧) నాజీ జర్మనీపై జరుగుచున్న యుద్ధములో పరస్పరము అన్ని విధముల సహాయము చేసుకొనుటకు యిరువురును అంగీకరించుచున్నారు.

(౨) ఒడంబడికగాని, యుద్ధవిరామముగాని, సంధిగాని యిరువురు కలిసిగాని చేయకుండుటకు అంగీకరించుచున్నారు.

ఈ ఒడంబడిక వెంటనే అమలులోనికి వచ్చును. రష్యా పార్లమెంటువారుగాని, బ్రిటిష్ పార్లమెంటువారుగాని ధృవపరుపవలసిన అవసరములేదు.

రష్యా జర్మనుల యుద్ధము

జూలై ౧౨వ తేదినాటి రష్యను ప్రకటనను బట్టి క్రిందటి రెండురోజుల నుండి చెప్పుకోతగినంత యుద్ధసంరంభమేమియు జరుగుటలేదని తెలియుచున్నది. నైజమైన అన్ని రంగములలోను యుద్ధము స్థంభించియున్నదనియే చెప్పవచ్చును. ఈ విరామము ముందు జరుగబోవు తీవ్రసంగ్రామమునకు సూచనగాయున్నదని లండనునందలి ప్రముఖులు తలచుచున్నారు.

రష్యను విమానములుమాత్రము రుమేనియాలో ఎక్కువబద్ధయున్న కిరసనాయిల్ గనులమీదను జర్మను సైనిక స్థావరములపైనను మోటారు దళముల మీదను మాత్రము బాంబులువేసినవి. జూలై ౧౧వ తేదినాడు రష్యను ఫిరంగులు జర్మను మోటారు దళముపైన దాడిసలిపెను. ౩౦ జర్మను టాంకులు నష్టమైనతరుపరి జర్మనులు పారిపోవుటకు మొదలిడిరి. వెంటనే రష్యను టాంకుల దళము ముందుకుచొచ్చుకొనిపోయి దాదాపు ౩ వేలమంది జర్మనులను చంపివేసినవి. ౨౫౦౦మంది ఖైదీలుగా చేయబడిరి.

నూతనముగా యీమధ్యనే తయారుచేయబడిన రాజత్వ సైన్యమును రష్యావారు యుద్ధరంగమునకు పంపుచున్నారు.

జర్మనులకు దినదినమును యుద్ధమునందు ప్రతిబంధకములు అధికమగుచున్నవి. రుమేనియాలోని కిరసనాయిల్ గనులపై బాంబులువేయుటవల్ల కొన్ని తగులబడిపోయినవి, రష్యావారి ప్రకటనను పరించి జూలై ౧౫వ తేదిన సోక్రావు, నైటిస్కు వోగ్రాడ్, నామిస్కు ప్రాంతములందు యుద్ధము జరిగినది. వాయువ్య దిశయందు లకోతయుద్ధము చేయగలిగినారు. గాని వారు మరలిపోవలసివచ్చెను. పశ్చిమోత్తర రష్యాలో యీలోచినువద్దను రాగా జర్మను సేనలు తరిమివేయబడినవి. అలను రష్యావారు తిరిగి ఆక్రమించుకొ

ఫిన్లండులోనికి జర్మను టాంకులు రాగానే వారి పెట్రోలంతయు అయిపోయెను, తత్కారణముగా వారి టాంకులు ఆగిపోయినవి. ఈ స్థితి నిచూచి రష్యనులు కొందరుపోయి, జర్మను టాంకులను, మరఫిరంగులను విరుగగొట్టి ధ్వంసముచేసిరి. అందున్న జర్మను సైనికులు లొంగిపోవుటచే వారిని ఖైదీలుగా తీసుకొని వెళ్లిరి.

రష్యను పారషూటు సైనికులు రహస్యముగా రుమేనియాలో దిగి అచ్చటి రైలుమార్గమును చెడగొట్టి తప్పించుకొని వెళ్లిపోయిరి తత్ఫలితంగా రెండు రైళ్లుబడిపోవుటయే గాక రాకపోకలుగూడ ఆగిపోయినవి.

జర్మనులుగూడ తాము గొప్పవిజయముపొందినామని ప్రకటించుచున్నారేగాని అవియన్నియు నిరాధారవార్తలని తెలియుచున్నది

సిరియా యుద్ధ విరామపు టొడంబడిక త్వరలో సిద్ధము చేయబడును

లండను, జూలై౧౩:-

౧౨గంటలసేపు చర్చజరిగినతర్వాత సిరియా యుద్ధవిరామపు టొడంబడికపత్రములో సిరియాలో విచీ హైకమిషనరగు డెంట్జు గారు పంపిన ప్రతినిధులు సంతకముపెట్టిరి.

ప్రతినిధివర్గమున కధ్యక్షులగు వర్డిలాక్ గారు ఒడంబడికపత్రముపై సంతకము పెట్టబోవుచుండగా విద్యుద్దీపములారిపోయెను. అప్పుడు మోటారుకార్లను కిటికీలదగ్గరకు తెచ్చి వాటిదీపముల వెలుతురులో సంతకములుచేసిరి. అవని పూర్తియైన తర్వాత డెంట్జ్ గారి ప్రతినిధులు వెడలిపోయిరి. వారువీడ్కొనునప్పుడు బ్రిటిషు ప్రతినిధులు మిత్రభావమును ప్రకటించిరి. యుద్ధభారముచే కాబోలు వర్డిలాకుగారు చాలా డస్సియుండిరి.

త్వరలో ఈ ఒడంబడిక సిద్ధపరచుకొనబడును. బెయిరూటులో డెంట్జుగారును కైరోలోనున్న బ్రిటిషు అధికారులును బ్రిటిషుమంత్రియగు అలివరులిటిల్టను గారును ఇందుకు సంబంధించిన వ్యవహారములను సాగించుచున్నారు-బ్రిటిషు విచీ ప్రభుత్వము అనుమతింపగానే ఒడంబడిక అమలునకువచ్చును-ఒడంబడిక షరతులనుత్వరలో ప్రభుత్వంవారిచే ప్రకటింపబడును.

బ్రిటిషు సైనికుల జాగ్రత

బ్రిటిషు సైనికులు సిరియాలో యుద్ధముచాలించినను ఎందుకైననుమంచిదని యుద్ధసంసిద్ధులుగా నేయున్నారు- ఫిరంగులప్రక్కనే వారు కాలముగడుపు చున్నారుగాని యుద్ధముసమాప్తమైనదిగదాయని శిబిరములలో సుఖజీవనము గడుపుచు ప్రమత్తులైయుండుటలేదు.

డంబడిక ఫలితం

యుద్ధవిరామపు టొడంబడిక ఫలితముగా ద్ధము ముగియుటరకు సైనికముగాను రాజకీయగాను సిరియా మిత్రుల వలి అధీనమునను.

సిరియాలో శాంతము నెలకొనుచున్నది

సిరియాలో యుద్ధమునకుపూర్వముండిన సమాజపరిస్థితులు మరల నెలకొనుచున్నవి. సిరియాతో వర్తకము సాగించుటకు పాలెస్టయిను వర్తకులు ఏర్పాటుచేసికొనుచున్నారు.

జర్మనీపై బ్రిటిషువిమానాల దాడులు

లండను జూలై ౧౩

బ్రెమెన్ మొదలగుప్రదేశములలో దాడిసలిపి బ్రిటిషువిమానములు విస్తారనష్టం కలిగించినవి. బ్రెమెన్లోని పారిశ్రామిక ప్రాంతంలోను, నౌకానిర్మాణశాలలపైన పెద్దఅగ్ని గోళపు బాంబులను అనేకములనువేసి, పెద్దమంటలనుకలిగించినవి మనబాంబర్లు రెండుకనబడుటలేదు, అని విమానమంత్రివర్గమువారు ప్రకటించిరి.

తూర్పు యూరపురంగములోతప్ప తక్కిన అన్ని యుద్ధరంగాలలోనుకలిసి, శత్రువిమానసష్టము నూటికిమించినది. ఈవిధంగా నాలుగువారాలుగా వరుసగా శత్రువుకునష్టంకలుగుచున్నది.

బ్రిటనుపై జర్మనువిమానములు

జూలై ౧౨ (శనివారము) నాడు రాత్రి వెలువడిన విమానమంత్రివర్గ ప్రకటనను బట్టి అదినమునమధ్యాహ్నము కొన్ని శత్రువిమానములు బ్రిటిషుతీరముల పైదాడిసల్పుటకై వచ్చినవనియును అందులో ఒకటిమాత్రమే యింగ్లండు పశ్చిమభాగమున బాంబులువేసినదనియు కొంతమందికి గాయములు కొంత నష్టముగూడ జరిగినదనియు తెలియుచున్నది.

నాజీ వైమానిక సుప్రసిద్ధుడు విధిలేక పట్టుబడినాడు

లండన్ జూలై ౧౧

'కెప్టన్ రాల్ఫ్ ఫీటర్ పిన్జకోను జర్మను సుప్రసిద్ధవైమానికుడు నిన్నటిదినమురాత్రి కెంటులో బలవంతముగా క్రిందికి దిగునట్లుచేయబడినాడు- బ్రిటిషు నలుపుబాంబర్ విమానాలు యితని విమానాన్ని ఎదుర్కొనుటలో తప్పించుకొనజాలక క్రిందికిదిగిపోయినాడు యితడు యింతకు ముందు ౨౨ పర్యాయములు యింగ్లండుపై జయప్రదముగా దాడిసల్పినాడట- అతనివిమానానికి ఎట్టిప్రమాదముగలుగలేదు-

ఆఫ్రికా యుద్ధరంగము

బెంఘాజీ మొదలగురేవులపై విమానదాడులు యథాప్రకారముగా జరుగుటకంటె ఆఫ్రికా యుద్ధరంగమునందు ముఖ్యాంశములేవియులేవు-

పాకిస్థానం ఇండియా కెంత మాత్రం పనికిరాదు

అఖండ హిందూస్థాన ప్రణాళికయే సరియైనది

కరాచీ, జూలై౧౩-

సింధుహోంమినిస్టరు గులాంహుస్సేను హిదాయతుల్లాగారు నిన్నరాత్రి యిక్కడజరిగిన బహిరంగసభలో పాకిస్తాను ప్రణాళికను నిరసిస్తూ యిట్లుచెప్పిరి-

చిన్నదేశాల స్వాతంత్ర్యమును నిలవబెట్టడానికి ఫెడరేషను కంటే ఉత్తమమైనది మరేదీలేదు-ఇండియాకు అఖండహిందూస్తాను ప్రణాళికే శ్రేష్ఠమైనది- పాకిస్తాను ప్రణాళిక ఎంతమాత్రం పనికిరాదు. ఇండియాలో హిందూజాతీ ముస్లిం జాతీ అనే రెండు జాతులున్నాయని ఇప్పుడు అంగీకరిస్తే యీరెండుజతుల సిద్ధాంతం రేపు అయిదుజాతుల సిద్ధాంతంగా మారిపోతుంది- ఇండియాలోవున్న అన్నిమతాలవారికి ఇండియాయేమాతృదేశము- ఇండియాలో వున్నవారే యేమతాలకుచేరినవారైనాకూడా వారందరు ఒక్కజాతికిచేరినవారే- అదేభారతజాతి-

బాల్టిక్‌లో రష్యా ఓడలకు విజయము

౧౬ జరమనునావలు ముంచబడినవి

జర్మనులు లెనిన్‌గ్రాడ్ వైపు చొచ్చుకొనిపోవుచున్నారు

బాల్టికునందలి రష్యాఓడలు జర్మనువారి డిస్ట్రాయర్లు, ౧౩ట్రాన్స్‌పోర్టునావలు మరియు టాంకులను తీసుకొనిపోవుచున్న ఒకఓడను ముంచివేసినవి-

రష్యాలో జర్మనుల విజయమును గూర్చి నిర్ధారణగాకపోయినను, జర్మనులు కొంత పురోగమనముచేసినట్లు తెలియుచున్నది- లెనిన్‌గ్రాడ్ వైపునకు జర్మనులసేనలు తీవ్రముగా పోవుచున్నట్లు తెలియుచున్నది-యీవైపున వారినినిరోధించుటకై రష్యనులు తగిన ప్రయత్నము చేయుచున్నారు- బెస్సరేబియా సరిహద్దులలోకూడ తగిన కట్టుదిట్టములు జరుగుచున్నవి-

ఆయుర్వేద వైద్య సమావేశము

సాయంకాలము ౪-౩౦లకు శ్రీధన్వంతరి విలాసము (కాచీగూడ) నందు శ్రీహాకీం రామకృష్ణయ్యగారి అధ్యక్షతను ఆయుర్వేద వైద్యుల సమావేశముజరిగి ఈక్రిందవిషయములు తీర్మానము చేయబడినవి.

౧ ప్రస్తుతము ప్రభుత్వమువారిచే ఆయుర్వేద వైద్యులకొసంగబడు గ్రాంటులవిషయమై జరుగుచున్న ప్ర[illegible]త్నము చాలాబాగుగానున్నదని ప్రశంసించి[illegible] గ్రాంటులు సరియగుసమర్థులయిన వ[illegible]ద్యులకొసంగునట్లు ప్రభుత్వము వారికి [illegible] నామాను పంపవలయును

[illegible]మునుబట్టి సమర్థులగు ఆయుర్వేద వైద్యులు ప్రభుత్వమువద్దకు డెప్యుటేషన్ వెళ్లవలయును

౩ ప్రస్తుతము ప్రభుత్వసహాయముచే జరుగుచున్న ఆయుర్వేదకాలేజియందు జరుగుశిక్షణము దేశప్రజలసౌకర్యమును గమనించిజరుపునట్లు ప్రభుత్వమువారికిమహజరురూపముగా డెప్యుటేషన్ రూపముగా మనవిచేయవలయును.

౪ ఇందుకుసంబంధించిన సకలవిషయములను యథారూపముగా జరుపుటకుగాను క్రిందఉదహరింపబడినవారిని అధికారసభ్యులనుగా నిర్ణయించనైనది. అవసరమునుబట్టి ఇందుకుకావలసిన ఇతర పెద్దమనుష్యులను చేర్చుకొనుటకు వీరికిఅధికారమివ్వనైనది.

౧ శ్రీహాకీంరామకృష్ణయ్యగారు అధ్యక్షులు

౨ శ్రీకృష్ణాచారి, జోషీ, యల్. యల్.బి హైకోర్టు వకీల్, ౩ శ్రీచింతామణిశాస్త్రి-విశ్వజోషి ఉపాధ్యక్షులు

౪ పండిత, రామానుజాస్వామి. కార్యదర్శి

ఇట్లు
రామానుజాస్వామి
కార్యదర్శి

అహమ్మదాబాదులో విపరీత వర్షము

జూలయి ౧౪ తేదినాడు అహమ్మదాబాదు జిల్లాలోని లక్ష్మీపురమనుగ్రామము అతివర్షము వల్ల వరదలోకొట్టుకొనిపోయినది- ప్రజలకూ, పశువులకూమాత్రం ఏమీఅపాయం కలుగలేదు. కాని, క్షేత్రములలోని సస్యములు పూర్తిగా కుడిచిపెట్టుకొనిపోయి చాలనష్టంకలిగించినదని తెలియుచున్నది.

మాంటినీగ్రో స్వతంత్ర రాజ్యమగుట

నియమబద్ధమైన రాచరికముండును

ఇటలీరాజు రీజెంటును నియమించును

లండను, జూలై [illegible]

మాంటినీగ్రోజాతీయ అసెంబ్లీ నిన్న [illegible]లో సమావేశమై, మాంటినీగ్రో స్వతంత్రసర్వాధికారయుతమైన రాజ్యమనియు, నియమబద్ధమైన రాచరిక ప్రభుత్వముండుననియు ప్రకటించె[illegible] రీజెంటును నియమింపవలసినదని ఇటలీరాజు కోరబడును ఆరీజెంటు కొత్తరాజ్యాంగ ప్రణాళిక ఏర్పాటుచేయును.

మాంటినీగ్రో ఇన్నాళ్లునుయుగోస్లావియాలో [illegible]ముగానుండెను

వినోబాభావే

ఆచార్యవినోబాభావేగారు గాంధీమహాత్ముని ఆదేశానుసారంగా యిప్పటికిరెండుమార్లు సత్యాగ్రహంచేసి శిక్షననుభవించి బయటికివచ్చినారు వారిప్పుడు మళ్లీ ఒకఆజ్ఞప్రసాదించినాడు. ఏమనంటే

'జూలై ౧౪ తేదీఉదయం ౭ గంటలకు పవ్నార్ గ్రామంలో సత్యాగ్రహంచేసి అక్కడ అరెస్టుకాకపోతే అక్కడికి ౧౦ మైళ్ళదూరములోవున్న ఆతఅనేగ్రామానికి నడిచివెళ్లి మార్గమధ్యములోగూడసత్యాగ్రహంచేయవలెను' అని.

ఖమ్మంమెట్టు వర్తకసంఘము మతసాక్షికసంస్థగాదు

ముసలిక త్ పత్రిక వార్త ఖండన

"ముసలిక త్ అనుఉర్దూవారపత్రిక తన 3౦వ అమర్దాద్ సం ౧౩౫౦ఫ సంచికలో "ఖమ్మం హిందూవర్తకులు రాబడిపన్ను విషయమై అందో ళనసలిపిరి" అనిఒక వార్తను ప్రకటించినది. ఇది యథార్థమునకుపూర్తి గావ్యతిరేకముగానున్నది. వాస్తవమేమిటంటే ౧౬వతారీఖునాడు ఖమ్మంమెట్టు వర్తకసంఘపు మహాజనసభాసమావేశము జరిగినది, ఎన్నో విషయములపైచర్చజరిగింది. ఎన్నోతీర్మానాలు గావింపబడినవి. అందులో రాబడిపన్నుగూడా ఒకటి. రాబడిపన్ను విధింపకుండుటకు ప్రభుత్వమును ప్రార్థించుచున్నారనుతీర్మానము ఏకగ్రీవముగా నంగీకరింపబడినది. అంతకుమించి ఎట్టిఅందోళనయు జరుగలేదు. ఈసమావేశము హిందూ వర్తకులపక్షమునగూడ జరుగలేదు. ఇదిమాసంఘపు మహాజనసభ సమావేశము.

మాసంఘమునే ఈపత్రిక మతసాక్షిక సంఘముగాకొనుచున్నదికాబోలు. మా నియమావళిలోని అరవదిరెండవసభ్యత్వపు అర్హతనుగురించిన నియమమున్నది. "పదునెనిమిదివత్సరములకు మించినట్టియు, ఖమ్మంమెట్టు మునిసిపల్ పరిహద్దులలో యేదైనలోకవ్యాపారమును వృద్ధిగాగలట్టియు సభ్యుడుగాచేరకపూర్వము ఆచరణలోనున్నట్టియు, తర్వాత, బహుజనాభిప్రాయముగా నిర్ణీతమైనట్టియు రేటునియమమునకైనను, ఒద్దుడుగానుండుటకుఒప్పుకొని, సంఘమునకు నిర్ణీతమగుసభ్యత్వరుసుమునుచెల్లించి,ఏజాతి మతమునకు సంబంధించినవారైనను సంఘసభ్యులుగా నుందవచ్చును. ఇచ్చటివర్తకులలో అధికభాగముహైదు లు, ఇతరమతస్థులుమాటలటుండనిండు. హిందువులలోనైనను, ఇతరకులములవారును చాలతక్కువవ్యాపారముచేయుదురు, అందువ సంఘసభ్యులలో అధికసంఖ్యాకులు కమిూషన్, కిరాణం, దుకాణదార్లలో ఇతరమతస్థులు దాదాపులేనిచెప్పదగినంత స్వల్పముగా నున్నారు. అందువలన సంఘసభ్యులలో దాదాపుఅందరును ఒకేమతమువారైన ఆశ్చర్యమేమియులేదు. అంతమాత్రమునచే సంఘమునకు మతసాక్షికతనంటగట్టిలలేదు. ఎవరైనను,ముసల్మాను లేక ఇతరమతస్థుడును వర్తకసోదరుడైనా, సంఘసభ్యుడుగాచేరగోరితే చేర్చుకొనుటకు సిద్ధముగానున్నాము. దీనికితార్కాణముగా మా సంఘసభ్యులుగా అందరుహిందువులేగాక, ఇద్దరుపార్శీలును, సభ్యులుగానున్నారు. ఇక్కడగల ఒక్కముసల్మాను కిరాణావర్తకసోదరుడూ, సంఘస్థాపనమొదలు నేటివరకు మాతోసహకారముసల్పుచున్నారు. ఇతరవర్తకము చేయు ముసల్మానుసోదరులను మాయందు సానుభూతితోనేయున్నారు. ముసలిక త్ గూడ మనరాష్ట్రమునందలి, కాముప్యమునుగా మతసాక్షికాభిప్రాయపూరితములయి, ఇతరులపైనిందల నారోపించుచు, ఎట్టివిషయమునకయినను, మతసాక్షిక పునిటమూయుపత్రికలలోనొకటియని తెలిసి చాల విచారముగల్గుచున్నది.

ఇట్లు
ఆకుల పూర్ణానందశర్మ
అధ్యక్షుడు

ఊరిబడికి - ఉద్వాసన

కరీంనగరంతా॥ గంగాధర గ్రామ ప్రజలు ఇట్లు వ్రాస్తున్నారు:—

"మాగ్రామంజనాభా ౨౫౦౦కు పైగా కలిగి ఉన్నది. ఈగ్రామంలో దాదాపు ౧౫సంవత్సరము నుండి దయామయులగు ప్రభుత్వమువారు ఒక ప్రాథమికపాఠశాలను (అంతకుపూర్వం గ్రామంలో బడిలేదు.) స్థాపింపజేసినారు. దానిలో ఒకనెలరకు విద్య బాగాశ్రద్ధగా చెప్పినారు ఉపాధ్యాయులు. పిదప ప్రధానోపాధ్యాయుడు హైనింగుకిష్ణణై వరంగల్ కుపోయిరి. వారిస్థానేఒక తెలుగుసరిగారాని ఉర్దూపంతులునియమింపబడెను. ఈయన శ్రద్ధగా పిల్లలనుప్రోగుచేయక చెప్పకపోవుటవలన బడిపిల్లలసంఖ్య తగ్గిపోయినని దురదృష్టకరమున అట్టిసమయములో విద్యాశాఖవాజంగారు పరీక్షకైవచ్చిరి. బడియొక్క స్థితిని చూచి దానిఎత్తివేయవలసినదిగా పైయధికారులకురిపోర్టుపంపినారు-దానిఫలితముగా పాఠశాల ఎత్తివేయబడెను. ఊరిలోనిపిల్లలందరు చదువులేకపాడయిపోవుచున్నారు కనుక మాగ్రామాభివృద్ధికి ప్రభుత్వమువారుశ్రద్ధతీసికొని మరల ఆపాఠశాలకనుజ్ఞనిప్పించి సమర్థులగు నుపాధ్యాయుల నియమించి మా పిల్లలకు విద్యాదానము చేయ ప్రార్థించుచున్నాము"

(నోటు-ఈవార్త కాపుండినికాపులతోను, ఉపుండి సంతకాలతోను మాకు పంపబడినది.
గో. ప.)

గ్రంథాలయ స్థాపన

జాజిరెడ్డిగూడెం

ఈగ్రామము సూర్యాపేటతాలూకాలో చేరియున్నది. సుమారు ఎనిమిదివందల గృహసంఖ్య మూడువేలకుపైగా జనసంఖ్యగలది. గ్రామప్రజలు గ్రంథాలయము స్థాపించుకొనుటకు ఎన్నాళ్లనుండియో ప్రయత్నించుచున్నను గ్రామాధికారులు సరియైనచేయూతనియ్యనందున చేయవదిలేకయుండిరి. కాని, చర షహరేవరు స్న ౧౩౫౦ఫ వృషనామసం॥ర ఆషాఢబ॥౧అగురువారంనాడుం త్రిం౧౧గంటలకు గ్రంథాలయముకొరకు నిర్ణయించబడినభవనములో సమావేశమై ఆంధ్రజనసంఘప్రచారకుడనగు నాసముక్షమున గ్రంథాలయముస్థాపించుకొనిరి. ఈగ్రంథాల యముప్రస్తుతము ౧౫౦పుస్తకములుకలిగి నాలుపత్రికలతోనడచుచున్నది. గ్రామప్రజల ఉత్సాహమునుబట్టిచూచినచో గ్రంథాలయము దినదినాభివృద్ధిగాంచి సూర్యాపేట తాలూకాలోనందు గ్రంథాలయములన్నిటికి మార్గదర్శకముగా నుండునని నమ్ముచున్నాను. గ్రంథాలయమునకు ఇల్లు మాట్లాడి ఇప్పించిన శ్రీయుత ఆరెడ్డి రామకృష్ణారెడ్డిగారు కడు అభినందనీయులు.

డి. సుబ్బారావు

గ్రంథాలయ స్థాపన

ఫణిగిరి (పరగ్ణా-ర)

ఈగ్రామము సూర్యాపేటతాలూకాలో చేరియున్నది. సుమారు ౫౦౦ గృహసంఖ్యకలది. ఆంధ్రజనసంఘ ప్రచారకుడనగు నేను గ్రామప్రజలతోసంప్రతించగానే ఉత్సాహముతో చరిషహరేవరు ౧౩౫౦ఫ ఆషాఢబ॥౧౦సోమ ఉదయము ౧౦గంటలకు సమావేశమై గ్రంథాలయము స్థాపించుకొనిరి. గ్రంథాలయమునకు ప్రత్యేకముగా గృహముదొరుకువరకు తమగృహమునే గ్రంథాలయమునకిచ్చినందుకు శ్రీయుత నరహరిగారు కడు అభినందనీయులు. గ్రంథాలయమునకుప్రస్తుతం రు౫-చందానమూలగుచున్నది. రెండుపత్రికలు మరియు గ్రంథాలయార్థము దానమర్పించిన వారి కొన్ని పుస్తకములవలన నడువబడుచున్నది. గ్రామప్రజలు ౨౫౦మంది ఆంధ్రజనసంఘములో చేరి చాలాఉత్సాహము కల్పించియుండిరి. ఇకముందుకూడా తమగ్రంథాలయము సూర్యాపేటలోనుండు ఇతర గ్రంథాలయములవలెనే అభివృద్ధికి తేగలరని నమ్ముచున్నాను.

ఇట్లు
డి- సుబ్బారావు
ఆర్గనైజరు ఆంధ్రజనసంఘం
తా॥ సూర్యాపేట.

అడవిశాఖవారి నిరంకుశత్వము

(ఓ.వి.) రుద్రంగి ౨౮-౯-౫౦

యీగ్రామము సిరిసిల్లతాలూకాలో చేరినది. కాని యీగ్రామపుపడమటివైపు అరణ్యముల సంబంధము (సేముగల రేంజి), నిజామాబాద డివిజను లోకలదు యీగ్రామములో సర్వే నెంబర్లు ౧-౧౬ వరకు సుమారు ౧౬౦౦ యకరములు అరణ్యములలో కలుపబడినవి. ఈ పట్టేదార్లు, సేద్యగాండ్రు యొక్క వ అడవిశాఖయందు అంబాడీకులమునకు చెందినవారు. ఈ నెంబర్లు వేరువేరుగా లేక రెండుచోట్లమాత్రము కేంద్రీకరింపబడినవి. ఇందులో సర్వే నెంబర్లు ౯-౧౬వరకు సుమారు ౩౦౦యకరములు ఒకచోట గలవు. యివిఅడవిసరిహద్దునుంచి ఒక ఫర్లాంగు లోపలనున్నవి. తతిమ్మవి సర్వే నెం ౧-౮ సుమారు ౫౦యకరములు, రెండవచోట అరుమూరుతాలూకాలో చేరిన మాసాలపొలమూరు బయట నెంబర్లలో కలిసియున్నవి. వీటినిఅరణ్యమునుంచి వేరుచేసి సులభముగా మాసాలనెంబర్లతో కలపవచ్చును.

సుమారు రెండుసంవత్సరముల క్రిందట జనాబు ఓదేదారు బందోబస్తు సహాయగారు సిరిసిల్లకు చేరిన రొల్లారెడ్డిపేటకువచ్చి పైపేరునబడిన నెంబర్ల పట్టేదార్లపిలిపించగ వారు అచ్చటికి వెళ్ళి వారిభూముల చుట్టు కంచెవేయించి వాటిని అరణ్యమునుంచి వేరుచేయుమని విజ్ఞప్తి పెట్టుకొనిరి. కాని వారు యీవిధజనుల కోరని రాకరించి పట్టేదారులలోయిద్దరికే, పలుకుబడిగలవారిని, మీకు బదులుభూములు యొక్కడ కావలెననిఅడిగిరి. నారుమూసాల (అరుమూరుతాలుక) పొలమూరులో, పోవుచున్న భూములకు సమీపమునవున్న పరంపోగు నెంబర్లో ఒక భాగము ప్రత్యేకించి, దానినికోరిరి-కాని ఆవిషయమ మాసాల రైతులు సేద్యము చేయు చు న్నం దు న ల న యివ్వజాలమని యు, అదే గ్రామములో మరియొక్కడ కోరినను యిచ్చెదమని తీర్పు గావించిరి. యితరపట్టాదార్లనడుగకయే వారికిగూడ మాసాల గ్రామములోనే బదలుభూములు యిప్పించవలెనని ఆజ్ఞాపించిరి. యిందులో కొందరుఅంబాడీవాండ్లు ఆభూముల సేద్యముచేసుకుంటు అక్కడనే స్థిరనివాసమేర్పరుచుకొనిరి. ఒకమామిడిచెట్టుకూడ పెట్టియుండిరి తీర్పులో వీరుండే గుడిసెలకు, మామిడిచెట్టు కిదెబ్బయివ్వవలెనని పరిష్కరింపబడెను.

అధికసంఖ్యాకులు బీదలును, నోరులేనివారు నగుటవలన, యీతీర్పు రద్దుచేయు విషయముపై అధికారులవద్ద ప్రయత్నములు సల్పజాలకపోయిరి-ఇందులో యిద్దరు మాత్రమే వరంగలు సుభేదారుగారిని యీపరిష్కారము రద్దుచేయుమని కోరిరి-వారుయీమొర వివరణరూపములతో అంగీకరించి యీక్రిందివిధముగా తీర్పుచేసిరి. "వీరు మాసాలలో కోరబడిన భూములు యితరరైతుల సేద్యముక్రింద వుండుటవలన యివ్వబడజాలవు. అడవిశాఖవారు వీరికి వేరేచోట కొంతభూమి అధికమైనయిచ్చి రాజీచేసుకుంటేసరే. అట్లుజరగనియెడల వీరు యీభూములనుతీసుకొనవిషయం భూమ్యాక్రమణచట్టముక్రింద చర్యగైకొనవచ్చును-ఈతీర్పు సమయములో హైజామాబాద అరణ్యమండలాధికారిగారు అక్కడనేవుండిరి. వారు దానినిచదివి సంతకముచేసిరి. యీపరిష్కారము ప్రకారము మొదటితీర్పురద్దుఅయినది. అడవిశాఖవారికి భూములుకావలెనని ఉద్దేశముంటే భూమ్యాక్రమణచట్టముక్రింద చర్యగైకొనవలసియుండును-దీనితోకూడ తృప్తికొందక యిద్దరుపట్టేదార్లు భూమ్యాదాయశాఖ కార్యదర్శిగారివద్ద మొరపెట్టుకొనిరి. యింకా అక్కడనువిచారణజరుగుచు చేయున్నది.

సుమారు రెండుమాసములకుపూర్వము స్థానికచౌకిదారుగారు, కొందరుపట్టేదార్లచేమాత్రము ఒకకాగితముపై, అందున్న విషయములు తెలుపకయే సంతకములుతీసుకొనెను. తర్వాతఅందు వ్రాయబడిన విషయముల నివేదించి వారు తమ భూములను వదలుకోవలెనని ఆజ్ఞాపించిరి. యీపద్ధతి చాలవిచిత్రముగానున్నను అధికారులచే సర్వసాధారణముగా ఉపయోగింపబడుచున్నది. సంతకములుచేయువారలు అందలివిషయములు తెలుసుకున్నను, తెలుసుకోకున్నను, అంగీకరించినను, అంగీకరించకపోయినను, సంతకముమాత్రము అంగీకారార్థముగా గైకొనబడును.

తర్వాత కొందరుపట్టేదార్లు అడవిశాఖరాష్ట్రాధికారికి (జంగ్లాతు సదరువాజముగారు) ఒక మొరపత్రము పంపుకొనిరి. అందుకొందరు పట్టేదార్లకుబదులు భూములు మాసాలలో యిచ్చుటవలన యిబ్బందులుకలుగుననియు, అట్టివారికి తమస్వగ్రామమగు రుద్రంగిలోనే భూములు ఇవ్వవలెననికోరి వారునివసించుగుడిసెలకు, వారు పెట్టినమామిడిచెట్టుకు, తీర్పుప్రకారము డబ్బు యిప్పించవలెననికూడకోరిరి. వారుకోరినభూములుయిచ్చేమట్టుకు వారుసేద్యముచేసేవి వారిస్వాధీనములోనే వుంచవలెననియుకోరిరి. దీనికియింతమట్టుకు యేలాటిజవాబురాలేదు.

ఈగ్రామమునకుసుమారు ౧౦ మైళ్ళదూరమున అడవిశాఖవారు, ఒకపల్లెనుస్థాపించి, దానిని ఆదర్శపల్లెగాచేయ ప్రయత్నించుచున్నారు. దీనిపేరు మిర్జానగరము యీనెల(అమర్దాదు) రావతేదిన, ఈపల్లెనాయబమీనుగారు, మాసాల రుద్రంగిచౌకిదార్లతోసహా, సమీపగ్రామముల నుంచి ౩-౪ నాగండ్లతెప్పించి మీదపేర్కొనబడిన నెంబర్లలోకి అకస్మాత్తుగావచ్చిరి వారు రాగానేరైతులు వరించిన ఘనకార్యము అచ్చటవేయబడినరొద్దులకొట్టము కూలగొట్టించుట. వారి శాఖనిర్మాణకార్యక్రమమునకు చెందినవు వీరుయిచ్చటచేయుకృత్యములు దానిభావమునకు చాలవిరుద్ధముగానున్నవి. తర్వాత అచ్చటకొన్ని విత్తనములుఅలికించి వేరేనెంబర్లకువెళ్ళిరి. పట్టేదార్లకేమియు ప్రతిఫలమియ్యబడలేదు.

పట్టేదార్లపక్షాన యేమైనప్రతిఘటనజరుగునేమో అని అనుమానముచే, అడవిశాఖఉద్యోగులపక్షాన ఒకహెచ్చరిక పంపబడెను- అందులోను

శ్రీశ్రీజగద్గురు శంకరాచార్య హంపీవిరూపాక్ష సంస్థానం స్వాములవారు

యేలిలాబాదు ౯ జాడ్య ౨౮లు

శ్రీవారు యీప వత్సరం యేదలాబాదులో సమస్తశిష్యులయొక్క ప్రార్థనచే ఆషాఢశు ౧౫ లు చాతుర్మాస్యదీక్ష ప్రారంభించినారు- బ్రహ్మానంద స్వామివారిచే ప్రార్థనచేయబడగా ఆ ౧౬ గోపాలస్వామి దేవాలయమునకు పోయివచ్చినారు.

ప్రతిదినము ఉదయం ౭ గంటలనుంచి ౯ గంటలవరకు సూత్రభాష్యంకాగలదు- సాయంత్రం శంకరవిజయం పురాణంకాగలదు- శిష్యులుకోరినప్పుడు ఉపన్యాసంకాగలదు-

శి. లక్ష్మీనర్సయ్య

పాఠశాల కావలెను

గుండెపూడి

(ఓ.వి.)

మాగుండెపూడి వరంగలుజిల్లా మధిర తాలూకాలోనిది, ఈగ్రామములో జనాభా ౧౦౦౦ వుండి కాని ఈప్రాంతమునమాకు బాలురవర్నాక్యులరు పాఠశాలలేవు. కొంతకాలముక్రిందట విద్యాశాఖవారికి గ్రామస్థులమందరమూకలిసి కనీసం సహాయపాఠశాలనైనా ఒకదానిని మాగ్రామంలో స్థాపించవలసినదిగా విజ్ఞప్తులను పంపుకొనియుంటిమి. కాని జవాబునుదయచేయరైరి. ఇటీవల ప్రభుత్వమువారు పాఠశాలలకొన్నింటిని యీరాష్ట్రమునందు స్థాపించుటకుఆజ్ఞయిచ్చియుండిరి. లోగడనే దరఖాస్తులను పెట్టుకొనియున్న మావంటి గ్రామీణులకు ప్రభుత్వంవారుచూపిన అనుగ్రహముఅందలేదు. విద్యాలేశములేక కేవలపశుతుల్యులమైయుండిన మావంటివారికి, ప్రభుత్వమువారిచ్చిన సౌలభ్యమును అందజేయుబాధ్యత విద్యాశాఖవారిపైనున్నది.

చేదారిగారి తీర్పు పట్టేదార్లమొర పూర్తిగనిరాకరించి. మొదటితీర్పునే స్థిరపరచినట్లు సూచింపబడెను. యిదిపొరపాటున జరిగిందో లేక తెలిసియుండియుగూడయిట్లు చేసిరో.

మూడుదినములతర్వాత యివరకువచ్చిన ఉద్యోగులె (నాయబు అమీనుగారు, మాసాల, రుద్రంగిచౌకిదార్లు) మిర్జానగరమునుంచి సుమారు ౩౦ నాగండ్లు ౫౦, ౬౦ మనుష్యులతోసహా నెంబర్లలోకి ప్రవేశించిరి. యిదివరకుశిథిలముచేయబడినగుడిసెను పూర్తిగాపీకివేయించిరి. యింకోచోట యెద్దులగుడిసెసుంజల గొడ్డలితోనరకంపబడెను. ఒకసేద్యగాన్ని గుడిసెలోనుంచి వెళ్ళగొట్టించి, గుడిసెనువానిచేతనే పరశురామప్రీతిగావించిరి. చాలకాలమునుంచి స్థిరనివాసమేర్పరుచుకొన్న అంబాడీలను ఏలాటి దయదాక్షిణ్యములేకయేవారలను గుడిసెలనుండివెళ్లగొట్టిరి. అక్కడఒక కర్షకుడు ౩-౪ కచ్చురములవరిగడ్డి యెద్దులవిషయముపెట్టుకొనియుండెను అందులో సగము తెర్లుచేయబడెను. నాగండ్లవాండ్లుకొంత మేపుకొనిరి. కొంతప్రతినాగటిమీద ఒకమోపుపెట్టుకొని యింటికితీసుకొనిపోయిరి.

యిటువంటి అమానుష, అనాగరిక కార్యములు, వర్షాకాలప్రారంభమందు, ప్రభుత్వోద్యోగులు, విద్యావంతులగు వారిచేజరుపబడుట మిగుల శోచనీయము.

లంచముల నిరోధము

సమితివారికి విజ్ఞప్తి

౧-౧౦-౫౦ ఫ.

ఈనిజాంరాష్ట్రమునగల లంచముల నిరోధక సమితివారి నివేదికత్వరలో ప్రకటింపనున్నారని మరియు అవిషయమున గొప్ప గొప్పనాయకుల, న్యాయవాదుల వాఙ్మూలములు తీసుకొన్నారను సూచనకూడ గోలకొండపత్రికద్వారా తెలిసినది- కాన పైసమితివారికి బీదరైతులవిజ్ఞప్తి విన్నవించుచున్నారము, లంచములవిషయమున గొప్పగొప్పవారికేమియు తెలియదనుట స్పష్టము. గొప్పవారికి పలుకుబడిగలవారికి స్వసుఖసంపదలు ధనమువల్లకలుగును, వీరైనలంచమువల్ల లాభముసార్జించెదరుకాని నష్టమేమాత్రములేదు, లంచములవల్ల సకలకష్టనష్టముల భారమువహించువారు బీదరైతులు వారినష్టములమాన్పి కష్టములీడేర్పుదద్దేశముగల దయాళుయులగు ప్రభుత్వమువారు శిద్ధవహించినను తమకు తగుఆధారములు లేకుండుటవల్ల బీదప్రజలబాధించు లంచపిశాచములు మొందలేదు, వారికష్టములుపోలేదు. తాముచేసినకృషియుద్దేశ్యఅభిప్రాయముఫలవంతముకాలేదు. కాన పైసమితివారు బీదప్రజలబాధించు లంచమునేపిశాచమువలంబించినమార్గములేవి. ప్రజలయిబ్బందులేవని తెల్పుటకు పత్రికలో ప్రకటించిన అన్నివిధులను గావిన్నవించుకొనగలము. పైకష్టము తెల్పుకొనుటకువర్తక ప్రభుత్వలంచగొండి వుద్యోగులవల్లకలుగుటిడివల్ల లేనివారుపెక్కుగలరు. పేరులేకుండ తమతమకష్టములు తెలుపుకొమ్మన్న అన్నిసంగతులు తెలియగలవనిప్రార్థన, మరియు పైసమితివారివిలాసము తెలిపిన చిన్నపుస్తకరూపముగా బోవు పల్లెప్రజలకష్టములు లంచములవిధానరహస్యము గావిన్నవించుకొనగలము.

ఇట్లు,

తెర్లుమద్ది, శిరిసిల్లా రైతులు.

విద్యాశాఖవారికి

పాపగల్లుగ్రామవాసుల మొర

ఈ గ్రామంతాలూకా నాగర్ కర్నూలు మహబూబునగరుకుచేరినది ౨౭-౮-౫౦ తేదిన పత్రికమూలమున పాఠశాలాభివృద్ధికైవిద్యాశాఖవారికి మొరసల్పియుంటిమి-

గతసంవత్సరము శ్రీయుత నాజీర్ సాహెబుగారు బడినిపరీక్షించి "పాఠశాలకై ఒకరూం, గంట, గడియారము వసతులుగావించిన మీ పాఠశాలాభివృద్ధికాగలదని" చెప్పియుండిరి.తదనుగా యిల్లు, గంట, గడియారపువసతుల కలుగజేసితిమి. కాని "దరిద్రునితలగడుగ గండ్లవాన" యన్నట్లు బీదల మొరలాలకించువారలేరైరి. దయచేసి యీకొరతైన విద్యాశాఖవారు మా పాఠశాలాభివృద్ధికి తోడ్పడగలరని కోరుచున్నాము-

గమనిక: మల్లివిద్యాశాఖవారికిగూడ దీని ప్రతిపంపినాము-

ఇట్లు

గ్రామప్రజలు

యుద్ధానికిముందు విరోధి దేశమునుండి రావడినది.

గోలకొండపత్రిక

వృషనామసంవత్సర ఆషాఢ బ॥

గురువారము

ఉస్మానియా విద్యాపీఠములో ముల్కీ భాషలు

ప్రతి సంవత్సరము ఉస్మానియా విద్యాపీఠకళాశాల ఎండకాలము సెలవుల తర్వాత మరల ప్రారంభమగువేళ విద్యాశాఖా మంత్రిగారు కళాశాలలో ఉపన్యాసమిచ్చుట పరిపాటియైయున్నది. ఈ సంవత్సరము కూడా అదేవిధముగా నవాబ్ మెహిదీ యార్జంగు బహద్దరుగారు ఉపన్యసించినారు. ఆసందర్భములోవారు దేశభాషలనుగురించి యిట్లు సెలవిచ్చినారు:—

"గత సంవత్సరము విద్యాపీఠములో సంస్కృతము, తెనుగు, మరాఠీ, కన్నడభాషలలో పరిశోధకబోధ చేయునట్లును, ఎం. ఏ డిగ్రీకై చదివి విద్యార్థులు డిగ్రీ పొందునట్లును ఏర్పాట్లు చేయబడినవి. ఇట్టిసౌలభ్యత చాలా అరుదుగా ఇతరత్ర కనబడును. ఇక ఎవ్వరికిన్ని ముల్కీ-భాషలయెడ అశ్రద్ధచూపబడుచున్నదను ఆక్షేపణ యుండనేరదు. ఎవ్వరైతే ఈఏర్పాట్లనుకోరియుండిరో వారు తృప్తిపడియుందురు. విద్యాపీఠములో ప్రాచీన లిఖితపుస్తకములు సేకరింపబడినవి. అవి దేశీభాషలలో తాటాకులలో వ్రాయబడినవి. అవి సుమారు ౨౦౦౦ వరకున్నవి."

నవాబుగారు సెలవిచ్చినవాక్యాలు చాలావిలువగలవి. వారియెడ ముల్కీ-భాషలవారు కృతజ్ఞులై యున్నారు. ప్రభుత్వమువారు ముల్కీ-భాషలను ఆదరించుటకుప్రారంభించినారనియు, అందులోను ఎం. ఏ అను ఉత్తమోత్తమదర్జానుండియే యీఆదరణను ప్రారంభించినారనియు, ఇక హైస్కూళ్ళలోను ఇదేవిధముగు ప్రాముఖ్యత కలుగగలదనియు, ముల్కీ-భాషల మాట్లాడు బహుళసంఖ్యాకులగు ప్రజలకు ఉత్సాహము, ఆనందము కలుగకమానవు. ఇతరవిద్యాపీఠాలలో ఎం.ఏ. పరీక్షలకు దేశభాషలలోను, సంస్కృతములోను ఇట్టిసౌకర్యాలు అరుదైయున్నవని నవాబుగారెందులకు సెలవిచ్చినారోయేమో. ఇతరవిద్యాపీఠాలలో ఈసౌకర్యాలు బాగాబహుకాలం నుండి ఏర్పాటైయున్నవి. పరిశోధన కవసరమైన ఉత్తమ గ్రంథ సముదాయము కూడాచేకూర్చబడియున్నది. ఎల్లప్పుడును సమకూర్చుచుందురు. మన ఉస్మానియా విద్యాపీఠములోను అటులే సంస్కృతాంధ్రాదిభాషలలో ఉత్తమ గ్రంథాలన్నియు చేకూర్చగలరనితలతుము. ఇదివరకే కొన్నియుండవచ్చునుకూడా— సంస్కృతము ముల్కీ-భాషకాదు. అది ఆర్యజాతిభాష. యూరోపు ఏషియాఖండాలలోని చీనా అరబ్బీభాషలకుతప్ప తక్కినభాషలకిది మాతృస్థానమువహించునట్టిదని పాశ్చాత్యులే ఒప్పుకొన్నారు. ఈలెక్క-ప్రకారం సంస్కృతము హిందీకి చాలాసన్నిహిత సంబంధము కలది. హిందీ అపరరూపమగు ఉర్దూకును చాలా సన్నిహితసంబంధముకలది. ఉర్దూలో, హిందీ, ముల్కీ, ఫార్సీ, అరబీ, పదాలుచేరినవి. ఒకఅరబీని వదలితే తక్కిన పదాలన్నియు ఫార్సీతోసహా సంస్కృతజన్యమైనవే. ఏదిఎట్లున్నను సంస్కృతమును ముల్కీ-భాషల మూడింటిని ప్రభుత్వమువారు ఆదరించినందులకు ప్రజలు కృతజ్ఞతాబద్ధులైయున్నారు. మేలును ప్రజలుమరువరు. తమకష్టాలను చెప్పుకొనకమానరు. ప్రభుత్వమువారును సుముఖులైయున్నారు. ఇక హైస్కూళ్ళలోను ముల్కీ-భాషకు ప్రాముఖ్యతఇవ్వుటయే మిగిలియున్నది. ప్రాథమికబళ్ళలో ముల్కీ-భాషలకు స్థానము చాలావరకు ఉండనేఉన్నదికదా.

నవాబుగారు తాటాకు పుస్తకాలనుగురించి చెప్పినారు. హైద్రాబాదు నగరములో ఒకడాక్టరుండెను. అతనివద్ద ఈగ్రంథాలు ప్రభుత్వమువారుఖరీదు చేసియున్నారు. ఇది మరొకవిశేషము. ఈ గ్రంథాలను విద్యాపీఠములో ఉంచుటకన్న వీటికి ప్రత్యేకశాఖ యేర్పాటుచేయుట అవసరము. తాటాకుల గ్రంథాలను సేకరించి వాటితోపాటు కాగితాలపైవ్రాసియుంచిన కైఫీయత్తులు స్థలచరిత్రలు మున్నగు గ్రంథాలనన్నింటినిగూడా సేకరించి ఒక "ప్రాచ్యలిఖిత గ్రంథసంస్థ"ను స్థాపించవలెను. అట్టి సంస్థలో అరబీ ఫార్సీ ఖల్మి గ్రంథాలుకూడా చేర్పవలెను. ఉత్తమమైన గ్రంథాలను శిథిలముగాకపూర్వమే ఎత్తివ్రాయించవలెను. ఈనాడుకూడా మన రాష్ట్రములో దొరికినన్ని తాటాకుల గ్రంథాలు బ్రిటిష్ ఇండియాలోకూడా లభించవని నిస్సందేహముగాచెప్పగలము. ఇంతవరకెన్నియో పురుగులు పట్టినవి. శిథిలమైనవి. నుసియైనవి అగ్నికాహుతియైనవి. గంగమ్మకర్పింపబడినవి. ఆంధ్రవిద్యాపీఠమువారు పైకమిచ్చి అదేపనిగా మనరాష్ట్రములో కొన్నినూర్ల తాటాకుల గ్రంథాలను సమకూర్చుకొని తెప్పించుకొనిరి. హైద్రాబాదు రాష్ట్రములో మరాట్వాడా కర్ణాటకములోని భాషాసేవకుల పరిశ్రమయెట్టిదో మాకు తెలియదుకాని తెలంగానావారు మాత్రము హనుమకొండ, ఒరంగలులలోను, హైద్రాబాదునగరములోను తాళపత్ర గ్రంథాలసేకరించుచు వచ్చినారు. హైద్రాబాదు నగరములో రెడ్డిహాస్టలులో కొన్ని అముద్రిత తాళపత్రగ్రంథములున్నవి. రెడ్డిహాస్టలువారును కొన్నితాటియాకుల గ్రంథాలను డాక్టరు సి. ఆర్. రెడ్డిగారికిచ్చివేసియుండిరి. హైద్రాబాదునగరములో లక్ష్మణరాయపరిశోధకమండలివారు కొన్ని నూర్ల తాళపత్ర గ్రంథాలు సేకరించియుంచినారు. హనుమకొండలో శ్రీ శేషాద్రి రమణకవులు సంపాదించియుండిన లిఖిత గ్రంథాలుసానికగ్రంథాలయానికియ్యబడినవి. ఇంకను కొన్ని ఉత్తమగ్రంథాలు శ్రీ ధూపాటి వెంకటరమణాచార్యులవారివద్ద నున్నవి. ఇంకను మరికొందరు వ్యక్తులు ఈవిషయములో శ్రద్ధతీసుకొనుచున్నారు. ప్రభుత్వమువారే పైన సూచించిన ప్రకారము ఒక కేంద్రాన్ని స్థాపించిన ప్రజలు బాగుగా తోడ్పడగలరని సూచించుచున్నాము. ఈ ప్రాచీన లిఖితగ్రంథాల సేకరణము సామాన్యమగు కార్యము కాదు. ప్రభుత్వంవారు సమకూర్చిన ౨౦౦౦ గ్రంథాలు అల్పసంఖ్య కాదు. ఇవి చివికిపోకుండా శ్రద్ధగా కాపాడవలెను. వాటివాటిపట్టిక వివరణలతోసహా ప్రకటించవలెను. ఉత్తమములని పండితులభిప్రాయమిచ్చిన గ్రంథాలనుఎత్తి వ్రాయించవలెను. ప్రభుత్వమువారు వాటిని ముద్రించవలెను. లేదా ముద్రింపదలచుకొన్నవారి కుచితముగా సీయవలెను. ఈవిధముగానో మరేయుచితరీతిగానో ప్రభుత్వమువారాచరింతురని మనవి చేసుకొనుచున్నాము.

"లేఖ."

శ్రీయుత చావా వెంకటకోటయ్యగారిక్కి నమస్కృతులు

చిలుకూరుసభలో నిర్ణయింపబడినసభ్యుని అగ్రత విషయంలో తమఅసమ్మతి తెలుపు మకార్యదర్శిత్వమును వదలుకొన్నారని తెలిసిమీఅభిమానానికి సంతోషిస్తున్నారము.

ఆంధ్రమహాసభలో నైతికంగా మాట్లాడుటవలన నేసవరణలు వీగిపోయినవనిమీరుగుర్తించియుందురు. నిర్వచనతీర్మానాన్ని సిద్ధపరచిన నాయకులు తమనేతాగర్వంలో మునింగి ఆంధ్రత్వానికేముప్పుతెచ్చారు. వారుకామ చేయుమన్నది మోసమనిఒప్పుకొనియు. తమపాలికి వదలలేదు. వారి పలుకుబడిపైమోసం, జూదం, అన్నపదాలుఉపయోగించి దానినితగ్గించుటైచ్చానికి బూనుకొనినందున నె వారిమాట నెగ్గిందనిమీరు గ్రహించియుందురు. వారుమాత్రం మహామహులతిదీర్ఘంగాఆలోచించి చేయబడ్డతీర్మానమని తమపలుకుబడివ్యయపరుచుకున్నారు: ఈలాంటిమహావ్యూహంలో చేయగతెల్లినమనభావాలు సైద్ధాంతికపాదహతి చేసొమ్మసిల్లడంలో చోద్యమేమిటెమ

కాంగ్రెసులో కుళ్లుచేరింది దానినేలో లగించాలని మాటిమాటికిచాటు మహాత్మునిపద్ధతికి పరుగెత్తువారేభద్రజాతిసభను బుద్ధిపూర్వకంగా సంకరజాతిగా చేయబూనుటవిచారకరము. అలితగతిలీనవాయింప గలముగాని, కన్నతల్లులు పేమమార్గమ్మగనముఅనిఅత్రి ఒదించువారే మీ పనికిరారని, తెలంగేభేదంగేఅని నిరసించువారిని తలదాల్పుట అభిమానులుసహింతురా?

భాషాలయాలద్వారాఆంధ్రసంస్కృతి మహాపూజచేయబడుచున్నది. మహాసభకవసరం లేదంటారుఒకరు. అయితేఅఖిలాంధ్ర మహాసభయుండగా ఆంధ్రపేరుతో ఈముసుగులో గుద్దులాడటంఏమిటో? పిఠాపాటివారు సెలవిచ్చినట్లుపుష్యరాగాలు కలకలలేయునకైనా ఆంధ్రమాధ్వీకంలోనిమాధుర్యానికి కరిగిపోవుసంస్కృతి వాటికిలేదుకదా, ఖండశర్కరయేదానిఅర్థమైతకుకరిగి, దాని మాధుర్యం హెచ్చించగలదు, కాబట్టిపీరనుంచిఅలాంటికోరికలు అనించటం వృథాసుమా.

ఆంధ్రవేషంలో స్టేటుకాంగ్రెసు నాడించడం తగదని మనం యీవార్తాయాత్రికులకు చెప్పవలసియున్నది. నిర్వచనమైనా, పేరైనా మార్చుకునే టట్టుచూడాలి. గోలకొండలోదేశించినట్లు ఒకకార్యవిధానాన్ని అవలంబించగలరని కోరుచున్నాను. మనభావాలకు (౧౩) సంవత్సరాల ప్రవాసంసంభవించినా మనంమాత్రం నిరుత్సాహపడకూడదనిచాటుటఆంధ్రసోదరులు తామువేదిక చూచిచేతులెత్తినమకు విచారిస్తున్నారు. వారిలోనిఈచలనం శుభసూచకంగాదా?

ఉత్సాహంతో ఎదుర్కొ-నివిజయాన్ని సాధించెదరని ఆశించుమీసోదరుడు.

పులిజాల హనుమంతరావు.
చందూరు. జిల్లానల్గొండ

గద్వాల వార్తలు

శ్రీయుత చిదిరెమఠం వీరభద్రశర్మగారి ఆగమనము. వీరికిగద్వాలలో ఘనమగు సన్మానము జరుగుట

శ్రీయుత చిదిరెమఠం వీరభద్రశర్మగారు బుధవారం ౨౭వఆషాఢమువాడు గద్వాలకేతెంచిరి, వారిమతస్థులైన వీరశైవులందరు వీరికిఘనమగు స్వాగతమొసంగిరి. ఆదినమేవీరిని శ్రీశ్రీ గద్వాల మహారాణీగారికి ఎరుకపరిచిరి. శ్రీవారువీరిని పూడూరుగ్రామమునకు శిల్పశాసనములు పరిశీలించమనిరి. వీరుపరిశీలించగా అక్కడనుండు వీరభద్రస్వామి గుడివద్ద ౧౩౦౦సం వత్సరములకు పూర్వపు ఒపూర్వశాసనము దొరికినదనియుదానిని "విభూతి" పత్రికలోత్వరలోనే ప్రచురించెదమనియు తెలిపిరి.

ఆరాత్రి౭గంటలకు శ్రీశర్మగారు శ్రీమహారాణీగారిసముఖమున "భక్తిమార్గము"నుగూర్చిఉపన్యసించిరి. మరుసటిదినము స్టేటుహైస్కూలు బాలురవాగ్వాద సంఘముయొక్క ప్రారంభోపన్యాసమునొసంగుచు "నీతి, నీతివిద్య" అనువిషయముమీద ఉపన్యసించిరి. శ్రీశర్మగారు రెండవదినమున "వేదము, వేదకాలము" అనుఅంశముమైనను మరుచటిదినము "శ్రీకృష్ణుడుచారిత్రకపురుషుడా?" అనువిషయమునుగూర్చి ఉపన్యసించిరి. తరువాత శ్రీశర్మగారు శుక్రవారంనాడు గద్వాలవదలి కర్నూలునకు ప్రయాణమైవెళ్లిరి.

శ్రీశర్మగారికి తమకులమువారైన శ్రీమాల్ వీరప్పగారు ౧౧౬రూపాయిలును తదితరప్రముఖులకలసి ౧౧౬రూపాలును సంభావనగొసంగిరని తెలియుచున్నది.

శ్రీకృష్ణ మందిరముయొక్క యేకాదశీ నవరాత్ర మహోత్సవములు జయప్రదముగా జరిగినవి

ఆషాఢశుద్ధయేకాదశికి ప్రతిసంవత్సరము యిక్కడ గొప్పగా శ్రీకృష్ణమందిరములో నవరాత్రమహోత్సవములు జరుగుచుండెడివి—కాని యీసంవత్సరము ఆషాఢమాసము రాగానే కృష్ణ మందిరముయొక్క-సభ్యులలో అంతరంగికకలహములుపెరిగిపోయెను—అంతటితో ఉత్సవములు ఆగిపోవునని అందరుఅనుకొనిరి—కాని శ్రీమహారాణీగారు పిలిచి వీరినివేరువేరుగా ఉత్సవములజరుపుకొనవలసినదనిఆజ్ఞాపించిరి—శ్రీమహారాణీగారు చూపినఆదరణవలన యీసంవత్సరము శ్రీఏకాదశినవరాత్ర మహోత్సవముల శ్రీహనుమాన్ దేవాలయములో మహావైభవముగా జరిగినవి, తరువాత గురువారమునాడుయిక్కడ బీదలకు సంతర్పణజరిగెను—యిందులోమేమారు ౨వేలమంది బీదలకు అన్నదానముచేసిరి. మందిర నిర్మాణమునకై శ్రీమహారాణీగారు ౧౦౦రూపాయిలుచందానొసంగిరి—యింకయీమందిరము త్వరలోనే నిర్మింపబడునని నమ్ముచున్నాము—గొప్పపండితులు ఏకాదశిమహాత్మ్యమునుగురించియు, వ్రతముల ప్రాధాన్యతను గురించియు ప్రసంగించిరి—

ఆబ్కారి వేలములు

గద్వాల ఆబ్కారివేలములు చాలజయప్రదముగా జరిగిపోయినవి—పోయినసంవత్సరమే 3౨వేలు ఎక్కువ అయివుండెను— ఈసంవత్సరము యింక ౧౩వేలు ఎక్కువఅయినది.—కనుక స్టేటుఅధికారులందరు యుద్ధమువచ్చి అన్నివస్తువులుప్రియమైనందువలన తమవేతనములుకూడ ఎక్కువఅగునని నమ్ముచున్నారు—

వర్షములు పడనేలేదు

ఈసంవత్సరము ప్రతిచోట అతివృష్టిచే కష్టపడుచుండ గద్వాలసంస్థానమువారుఅనావృష్టిచే కష్టపడుచున్నారు— యిప్పటికింకను పొలమంతయు పైరుపెట్టుటకు తగినంతవర్షముగూడ కురియలేదు—

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా

లాభప్రకటన

ఆల్ ఇండియా సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్ యొక్క- ఒర్ధసంవత్సరపు యీ నికరలాభము— 21,08,145

పైమొత్తంలో 6 o/o చొప్పున మధ్యకాలపు లాభవిభాగమును ప్రకటించగా లాభవిభాగపు మొత్తం— 5,04,396

మిగిలిన మొత్తం— 16,03 049

మరుసటి అర్ధసంవత్సరమునకు లెక్క-లోనికి తీసికొనిరాబడినవి—

సమకాలికాభిప్రాయము

హైద్రాబాదు ప్రభుత్వఋణము

౭ జూలైనాటి హైద్రాబాదుబులెటిన్ సంపాదకీయములో హైద్రాబాదుప్రభుత్వమువారు 3 రూపాయీల సాలావడ్డీపై ౧ కోటిరూపాయీలఋణము తీసుకొంటామని ప్రకటించియుండిరి. నిర్ణయతేదీనాడు బాకీయిత్తుమని వచ్చినఅభ్యర్థుల మొత్తమునుచూడగ ౨ కోట్లవరకు అప్పుఇచ్చుటకు సిద్ధపడినట్లువిశదమైంది.

ఇదంతయుమనరాష్ట్రీయార్థికస్థితిసౌష్ఠవముపైనను మనప్రధానమంత్రిగారి సమర్థత, అర్థికమంత్రిగారిశ్రద్ధపైనను ఆధారపడినదనివ్రాయుచు బుల్లెటిన్ వారు స్థానిక బేంకులలో సహాయమునుగూర్చి వ్రాసినారు— అందు రఘునాథమల్లు బేంకువారిని గురించి యిట్లువ్రాసినారు—

"ఛానిగీ బ్యాంకుఅయినప్పటికిని రఘునాథమల్ వారిబ్యాంకుద్వారా ప్రభుత్వమువారికి ఋణములను స్వీకరించుటకు చేయబడినకృషి అత్యంత ప్రశంసార్హము— ఇంతేగాక ఇదివరకు రెండుపర్యాయములిట్టే ప్రభుత్వమువారు ఋణమునకోరినప్పుడుకూడ యీబ్యాంకువారు తనుచాకచక్యమును ప్రకటపరచుకొనిరి— వీరి యీకృషి సర్వజనానుకరణీయమైయున్నది— యీ ఋణధనమంతయు నిర్మాణవ్యయములకును, రైల్వేమరియు, ప[illegible]ప్రభుత్వముచాలు డిఫెన్సు లోనుకొరకై ఉపయోగింపబడుచుండుటచే వీరిశ్రమయంతయు మిక్కిలివిలువగల్గియున్నదని తలచుచున్నది.

అఖిలభారతనాయకుల సమావేశము

పూనాసభకు రానున్న ప్రముఖులు

నైనిటాల్, జూలై ౧౩

జూలై ౨౬, ౨౭ తేదీలలో సర్ తేజ్ బహదూర్ సప్రూగారిఅధ్యక్షతనుజరుగనున్న అఖిలభారతనాయకుల సమావేశానికి హాజరుకావలసిందిగా సర్ జగదీశ్ ప్రసాదుగారంపిన ఆహ్వానాన్ని స్వీకరించి వివిధరాష్ట్రములనుండి అనేకసంఖ్యప్రముఖులు, హాజరవటానికి తమసమ్మతిని తెలియచేశారు. సభకురాగలవారిలో సర్ మీర్జాయిస్మాయిల్, సర్ యం. విశ్వేశ్వరయ్య, సర్ అర్దెశిర్ దలాల్, చునిలాల్ బి. మెహతా, సర్ పురుషోత్తందాసు ఠాకూరుదాస్, యం. యస్. ఆనే వి.డి. సావర్కార్, డాక్టర్ మూంజి, బి. శివరావు మొదలగువారుముఖ్యులు.

రాజప్రతినిధి కార్యకర్తృసంఘము

విస్తరింపబడును

రాజప్రతినిధిగారి కార్యనిర్వాహక వర్గమును వృద్ధిచేసేవిషయములో ఒందనుండి స్థిరమయిన ఆజ్ఞలు సిమ్లాకుచేరినట్లు తెలియుచున్నది, త్వరలోనేదానిప్రకటనరూపంలో రాజప్రతినిధిగారు వెలువరించవచ్చునని యూహింపబడుచున్నది. ఈ ప్రకటనలో రాజీయవిషయాలకు ప్రాముఖ్యం ఉండదు— కార్యవర్గవిస్తరవిషయాలనుగురించేయెక్కువగా తెలుపబడుతుంది. ఇందులో, సర్ రామస్వామి మొదల్యారుగారిశాఖ రెండుగా పృథక్కరింపబడునను సూచనయున్నదట—

రాజప్రతినిధి ముగ్గురు, నలుగురి పేర్లమాత్రం ప్రకటించి కార్యవర్గములో అనధికారులసంఖ్యయెక్కువగాఉండేటట్లు ప్రకటించవచ్చును. [illegible] అభిప్రాయము, ముఖ్యంగా సప్రూపార్టీవారిభిప్రాయం జాగ్రత్తగాగమనించబడును.

డక్కా శాంతరూపం

జూలై ౧౧, ౧౨ తేదీలలో డక్కాలోమరి పూర్వసంరంభాలు వినబడలేదు—ఇంతవరకుపూర్తిశాంతిభద్రతలకు లోపంలేదని తలంపబడుచున్నది. కానిఇంకాదుకాణాలు, విద్యాసంస్థలు, మూసివేయబడియున్నవి. మొత్తంయింతవరకు౩౬౦మంది అరెస్టుచేయబడినారు. మిలిటరీవారు, పోలీసువారు, జాగ్రత్తగాకాపలాలుకాస్తూ త్రిప్పుతూయేవారిని, [illegible], కారులను, బస్సులనుపట్టి పరిశోధిం[illegible]చుచున్నారు.

హిట్లరు—గోరింగుల వైముఖ్యం

లండను, జూలై ౧౫

జూలయి ౧౫ ఆదివారంరాత్రి రష్యారేడియో లో యీక్రిందివిషయం ప్రకటింపబడినట్లు తెలియుచున్నది. ఈవిషయాలు స్వీడనులోని గౌరవనీయులద్వారా తెలిసినవని వెల్లడింపబడెను.

జర్మనీవారు రష్యాపై దాడిసాగించేముందు రష్యాపై దండెత్తువిషయంలో హిట్లరుకున్ను గోరింగుకున్ను అభిప్రాయభేదాలు వచ్చినవి. పశ్చిమరంగంలో జర్మను విమానసష్టమధికంగా ఉండుటవల్లను, క్రీటు, బాల్కనురాజ్యాల యుద్ధాలలో ఖర్చూసాఖా, వైమానికులూ అపరిమితంగా నష్టం కావటంవల్లనూ, రష్యాపై దండెత్తుట శ్రేయముకాదని గోరింగువాదన. దానికి హిట్లరుకు గోరింగుపై చాలాఆగ్రహముకలిగినది. దానిపై "నీవుపౌరుషహీనుడవు, పిరికిపందవని" గోరింగును హిట్లరుతిట్టినాడు. అదికారణంగా రష్యాయుద్ధరంగంలో గోరింగు ప్రసక్తిలేకుండా తానేస్వైన్యాన్ని నడిపించుచున్నాడు హిట్లరు. తత్కారణంగా గోరింగుపేరు యేమున్నను పత్రికలలో వినబడుటలేదు. గోరింగును స్థలాంతరంలో నిగ్బంధ ప్రవాసంలోఉంచుటట్లు ఆజ్ఞాపించవలసినదని హిట్లరుయొక్క పోలీసుశాఖామంత్రి హిట్లరుకు సలహాయిచ్చినట్లుగా తెలియవచ్చును."

బాలికల ఉన్నతపాఠశాల

నారాయణగూడ

[illegible] తెలుపుచున్నారు. ఈపాఠశాలలో ఈసంవత్సరము ౧౫, జూలై ౧౪[illegible] నుండి బొంబాయి మహిళావిశ్వవిద్యాలయమునకు సంబంధించిన క్లాసులు ప్రారంభింపబడినవి. ఇందుసకుగాను అనుభవముగల [illegible] ఉపాధ్యాయులు. టి. సీతాపతిరావు బి.ఎ. బి-ఇడి. ఎ. కవిరాజా, బి.ఎ., కే. వి- [illegible] శ్రీ విద్యాశా [illegible] బోధించెదరు. [illegible] చెల్లించవలెను. [illegible] జే.ఎ.యస్., కె.ఎ.ఎస్., [illegible] విద్యార్థినులు [illegible] ఉపయోగ [illegible] కోరుచున్నారు.

ఆంధ్ర నాయకుల పర్యటనము

[illegible] ౧౧, ౫౦.

ఆంధ్రమహాసభను [illegible] మరియునిర్మాణకార్యక్రమమునకు [illegible] శ్రీయుత రామచంద్రరావుగారును నారాయణరెడ్డిగారును యీ [illegible] జిల్లాల పర్యటనము సలుపుచున్నారు.

కలరా గడబిడలు

ఆర్యసమాజమువారి సేవ

మహబూబునగరు, ౫ షహరేవరు ౫౦ ఫ.

ఈగ్రామమున ౧౫ దినసములనుండి కలరా అల్లరులుచెలరేగి ౨౦, ౨౫గురుజనులు చనిపోయిరి. ఇందుకుకారణము ముఖ్యముగా స్థానికమున వల్లానుండి వచ్చేనీరుబాగులేకపోవడము, గ్రామపారిశుద్ధ్యము అనగా సఫాయి యింతెజాం యేమాత్రముబాగలేక సందులలో కాలువలమురికిచెప్పనవసరములేదు. యిక వీధులలోనేగాక లోకల్ ఫండు కమేటిసభ్యుల యిండ్లముందరగూడ ప్రతిరోజూసాయంత్రము చెడ్డవాసనగొట్టుచున్నది- మరియుబావులలో పొటాష్యంమందు ఎక్కువగా కలిపినందున నీరుచాలచెడినది. ఇదిగాక గ్రామములో సాయంత్రం వీధులయందు వెలిగించు లైట్లుకొన్ని ఒకగంటవరకేయుండును. కొన్ని వెంటనే చల్లారి అంధకారమగును- ప్రజలయొద్ద (రోషినిపట్టి)పన్నులు యింటిపన్నులు నిలకడలేక ప్రజలవస్తువులను జప్తిచేసి వసూలుజేయుచున్నారు-వెల్తురులేనిది మేమురోషినిపట్టి యెట్లు యివ్వాలనిఅడుగగా మీరుదానికొరకు వేరేకార్యాయిలేసుకొనుడని జవాబుచెప్పుతారు. కలరానుండి చనిపోయిన యింటివాండ్లను మీరుగ్రామమువెలుపలికిపోయియుండమని డాక్టరుగారు అంటున్నారని తెలియుచున్నది- పాపము వర్షాకాలము. వారలు గుడిసెలువేసుకొని ఎక్కడయుండగలరు. లోకల్ ఫండు కమిటీసభ్యులు మరియు అధికారులు సఫాయివిషయములో రోష్నిలైట్లవిషయములో నీటివిషయములో ముఖ్యముగా శ్రద్ధతీసుకొనుట అవసరము- శ్రద్ధతీసుకొనని చో యింకా కలరావ్యాప్తి అధికముకాగలదు-

ఇట్లు,

లింగూరు చిన్నప్ప

మంత్రి ఆర్యసమాజము

మహబూబునగరము

రాజుగారి జన్మదినోత్సవ సందర్భమున రాజకీయ ఖయిదీల విముక్తి

యిదివరకు రాజకీయ నేరములపైన నిర్బంధించియుంచబడినవారిని శ్రీరాజుగారి జన్మదినోత్సవ సందర్భమున విడుదల చేయబడుదురు- మరియు ధూల్ పేటలో జరిగిన హిందూ ముసల్మానుల హాముల సందర్భమున కొందరిని యావత్ జీవము నిర్బంధించుటకు మొన్ననే తీర్పు చేయబడిన వారినిగూడ ఈసందర్భములో విడుదలజేయు సూచనలున్నట్లు తెలియుచున్నది

చప్రాసీ పటేలును మెడబట్టి గెంటుట

నేరము విచారణ జరుగుచున్నది-

ఇదివరకు బాగాయతు తాలూకాలో చేరిన దూంపల్లిపటేలును తహసీలు బాగాయతుచప్రాసీ మెడబట్టిగెంటివేట్లుగాను, తాలుకుదారువద్ద దరఖాస్తుపెట్టుకొనగా తాలుకుదారుగారు తహసీలుదారునకు విచారణచేయుటకు ఆజ్ఞ యిచ్చినారు- తహసీలులో విచారణ జరుగుచున్నది-



హైదరాబాదు బజారు ధరల

తేది ౯-౧౦

పల్లా

బియ్యము

కిచిడిసాంబర్లు			
సంబర్లు			
ఢిల్లీబోగా			
రాంసాగ			
జాన్కా			
బుసం			
జేరావరి			
గోధుమలు			
షర్బతి			
బన్సీ	౧		
అమ్మకి	౧౨		
పోటియా	౧౫	౯	
ఎర్రగోధు	౧౫	౯	౦
జొన్నలు			
తెల్ల జొన్నలు	౧౦ నుండి ౧౧		
పచ్చజొన్నలు	[illegible]	[illegible]	౦
మడిక జొన్నలు	[illegible]	[illegible]	౦
సెనగలు	[illegible]	[illegible]	౦
కందులు	[illegible]	[illegible]	౦
మినుములు	[illegible] నుండి [illegible]		
అంకెలు	౧౩	[illegible]	౦
సజ్జలు	[illegible]	[illegible]	౦
పప్పులు			
సెనగ పప్పు	[illegible]	౦	౦
కంది ,,	౧౫	[illegible]	౦
సిరిసెనగ,	[illegible]	౦	౦
లంక ,,	౧౫	౦	౦
మినప ,,	[illegible]	[illegible]	౦
పెసర ,,	[illegible]	[illegible]	౦
బెల్లము	౧౧ నుండి ౧౩		
ఉప్పు	[illegible]	౧౩	౦
వుల్లిగడ్డ	౧౩ నుండి ౧౫		
తెల్లపరుగు	[illegible] నుండి [illegible]		
చక్కెర మణుగు [౮౦ సేర్లు]			
జావా ,, ,,	౧౮	౦	౦
బొంబాయి ,,	౧౩	౧౮	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు ,, ,,	౧౩	[illegible]	౦
ఎర్రచక్కెర ,, పల్ల	౧౩, నుండి ౧౫		
దర్గచక్కెర ,, ౮౦ సే.	[illegible]	[illegible]	౦
ఎల్లిగడ్డ మణుమ్కు ౧౨ సే.	౮	౮	౦
అల్లం ,, ,,	౮	[illegible]	౦
మణుగు ౧౨ సే			
కొబ్బెరనూనె ,,	౮	౯	౦
కుసుమనూనె ,,	౩	౮	౦
నువ్వులనూనె ,,	౩	[illegible]	౦
వేరుసెనగనూనె ,,	[illegible]	౧౮	౦
కిరోసీను (గ్యాస్, ,, డబ్బా ౧			
నెయ్యి మణుగు ౮౦ సేర్లు			
విదరు నెయ్యి ,,	౮౯	౦	౦
తెలంగాణా ,,	౮౫	౦	౦
వనస్పతి డబ్బా ౧౫	౧౧	[illegible]	౦
బంగారు తులా ౧కి	౫౦	౮	౦
వెండి ౧౦౦ తు	౯౧	౦	౦
,, తు ౧కి	౦	౧౧	[illegible]
సవరన్ ౧కికల్దారు రూ-	[illegible]	౯	౦
మారకం			
హాలీకి కల్దార్లు	౧౨	౯	[illegible]
కల్దారుకు హాలీలు	౧౨	[illegible]	[illegible]
ఉస్మానియా బస్తా	౧౧	౮	౦
వేరుసెనగ	౯	౮	౦
ఋద్దలు పల్లా ౧కి	౯	౮	౦
పప్పు ,,	[illegible]	౦	౦

గమనిక:- ధరలు ప్రతీరోజువరకు సరియైనవిగా తెలుసుకొనుము- అయినను ఏమైన పొరపాటులు దాని పత్రిక వారు బాధ్యులుకారు.

...ఆశ్రికపైనఆష్ట ...లో నాకు ...రివార్తలబల ...యాలు క ...పర్చుము ...కుండ ...మని

...హ్మ ...షయము ...దానికిరూలిం ...రు ఒప్పుకొనిరి.

...మచర్య, రెండుకవగా ఒకటిరెండుమాత్రములో మా ...ప్పుడు ఈ టెకినికల్ ఆక్షేపణఅని ...గుండును, ఆంధ్రుల సంపర్కి ఆంధ్ర ...సభద్రక్షణమునకు భంగము కలుగజేయు వి యమావళిమార్పులు సిద్ధాంతవిరుద్ధముగానున్న వి. నియమావళిగిమార్పు చేయుటకు నోటీసు అవ ...గా ముందుగా స్థానిక పత్రికలలోగాని ప్రకటన ద్వారా గాని ఈ చిత్తునియమావళిని 21 అక్షల ఆంధ్రులకు తెలియకుండ, ఈ సంఘమువారి నూ ...స్థాయిసంఘమువారి అంగీకారము నియ మావళి ...ప్రకారము 38 సూత్రమునను స ...ంచియున్నదని అధ్యక్షులవారు జరిగినమహాస ...లో అనుచున్నారే. అదియొకరపాటు. యిది వరకు నియమావళి అంగీకారముపొందినతరువాత నియమావళి అంగీకారముపొందునప్పుడు ముం దుగా స్థానిక పత్రికలలో చిత్తునియమావళి ప్రకుల

ను అన్ని జిల్లాలలోని తాలూకాల ప్రముఖులయొ క్క అభిప్రాయములను తీసుకొనివతదుపరి మ హాసభలో చిత్తునియమావళిని ప్రవేశపెట్టడముజ రిగినది. ఈతూరి అట్లుజరుగుటలేదని వాదాదవ యుండెను,

ఇప్పుడేయిప్పుడు యింతకట్టు చిత్తునియమావళి అందజేసిరి. ఈవిషయము నాతోపాటు ఆంధ్ర పితామహులైన శ్రీ మాడపాటిహనుమంతరావు గారు ఈవిషయములో నియమావళి మార్పుచే యునప్పుడు యేకీభవించుచు వారితో వాదించిరి. ఇంకొకవిషయము మహాసభ లెక్కలను ఆడిటు చేయించుటకు ప్రతిపాదించిరనియు శ్రీ మందుములవారు ప్రతిఘటించిరనియు ప్రకటన లో వాదించిరి.

నాతీర్మానము ఇట్లుండెను—"ఆంధ్రమహాసభ దినదినము అభివృద్ధిగాంచుచు పట్టి-తాలూకా-జి ల్లా-కేంద్రసంస్థలు ఏర్పాటైనందున వీటిఅన్నిటి లెక్కల బాధ్యత మహాసభపై నున్నందున ఆడిటు 'వస్త్రము-పట్టి-తాలూకా-జిల్లా కేంద్రసంఘాల లెక్కలను పరిశీలించుటకుగాను ఈ మహాసభవా రు ఆడిటర్ అవసరమని ఒక ఆడిటర్‌ని నియమించు చున్నారు"

'ఈతీర్మానము పడిపోవగా అధ్యక్షులవారి నోటీసుద్వారా మహాసభలో ప్రవేశపెట్టుటకు అం దజేసియుంటిని కాని అధ్యక్షులవారు దానిపైటికి తేకయే ప్రకటనచేసినారు. అది సరియైనదికాద నుటకు నేను సాహసించుచున్నాను. యింతేగా కుండా నియమావళి మార్పులలో "ఆహ్వానసంఘ మువారినిజేదిక లెక్కలతో మహాస్థాయిసంఘము నకు అందజేయు' (అనుదానిలో) ఆడిటుచేయించిఅను సవర. తేగా దానిని అందరుఏకగ్రీవముగా అంగీక రించిరి ఆడిటుఅనగానే శ్రీయుత మందుముల వారు ఈవిషయము తమపైతీసుకొని నేను ఏడు సంవత్సరములనుండి కేంద్ర సంఘములో పని చేయుచున్నాను. మాసంఘాలు యేవిన్నియిలాం టిపొరపాట్లు చేసియుండలేదు-దానికి నేను జవా బుదారినిఅనుచు సభ్యులకునచ్చచెప్పుచు నాతీర్మా నమును ప్రతిఘటించిరి.

ఆడిటు రెండుకవసరమో ముందుకు నేను వాటివివరాలు పాఠకులకు తెలియపర్చగలను—

బొజ్జం—

ప్రకటింపబడని వ్రాతలు

ఈక్రింద ప్రకటింపబడినవ్రాతలను ప్రకటింప జాలము- వానికికారణములు వానివానియెదుట నే తెలుపబడినవి ౧ లీడర్లైకుల ప్రార్థన సంతక ములేదు, విలాసములేదు, ౨ బహిరంగలేఖ చిలు కూరుమహాసభ ఈచర్యలపబడినది, ౩ లింగన్నపే టవార్త దీనివ్రాతఅస్పష్టము, ౪ సదాశివపేట వి వాదతీర్మానము, విశిష్టతలేదు, ౫ సదాశివపేటఅ ధునాతనులఆవోహాలు_ వ్రాసినవారిసంతకంలేదు సంతకములేనివార్తలు పంపకూడదుఅని చాలా మారులు తెలిపినాము, అట్లేపంపువారికి టపాస్పన ష్టము ప్రాప్తించును_౬ నారాయణ తీర్థాశ్రమము నాకుసంబంధములేదు. ౭ ఖమ్మంనానువాయునా డెములో గిర్దావరు తప్పుడునక్రాలు-విశేషముల వి లాసములేదు_ పేరుతో ప్రకటించిన బాధ్యతవ హించుటకై యంగీకరింపవలెను. ౮ నల్లగొండ రైతులపరిస్థితులు సంతకంలేదు. ౯ అష్టమాంధ్ర మహాసభఅపోహలరహస్యముఈచర్చ ముగించబ డినది. ౧౦ తిరుపూరుదువార్త ఈతూరుఎక్కడిదో తె లియదు ౧౧ ఆంధ్రమహాసభవ్యాసము- ఆక్షేప ణీయవిషయాలుకలవు. ౧౨ ఖమ్మంమెట్టు, చౌ దరీ చమత్కారము విశేషమునపరిచితుడు, విలా సములేదు. ౧౩ సిరిసిల్లభూమిపన్నులనూలు, సం తకములేదు. ౧౪ ఒకహిందూ స్త్రీఆత్మహత్య, జనగామ వ్యభిచారపుముచ్చటకలదు. ౧౫ సదా శివపేట, ఆర్యసమాజాలఅసత్యప్రకటన, ఇట్టివా ర్త సనాతనపత్రికయందు యిదివరకే ప్రకటింపబడినది. ౧౬ నల్లగొండహైస్కూలు విద్యార్థులమొర, సంతకంలేదు ౧౭ పండిత ప్రభాకరుగారి వివిధ మనము, సదాశివపేట సనాతనులవార్తవలెనేఇది యు ప్రకటింపబడదు ౧౮ ఆంధ్రమహాసభ విశా దతీర్మానము దేవులపల్లి వెంకటాచలపతిరావు గారివ్యాసము ఈచర్చయాపివేయబడెను. ౧౯ మధిర మహాదేవపురము సంతకములేదు. ౨౦ శ్రీ నాతవధర్మ ప్రశంసా పం చకములు, (పద్యాలు) పద్యములు ప్రకటింప బడవు.

నేలకొండపల్లి—ఖమ్మం

శ్రీవిరాటరాయాంధ్ర భాషానిలయము

ఈపేరుతో ౧౯౧౫ వ సంవత్సరములో నేల కొండపల్లియందు ఒకగ్రంథాలయము స్థాపించబ డినది. నిజాంరాష్ట్రమున స్థాపించబడిన గ్రంథాల యములలోనిది ఆరవదిగ ఎన్నబడినది. అప్పటి కార్యకర్తల యుత్సాహమువల్ల యీభాషానిల యము తగినంత భాషాసేవచేయగలిగినది. అట్లుఒక దిసంవత్సరములు మాత్రమేజరిగెను. సుమారు యిరువది సంవత్సరములనుంచి యిది నామమాత్రా వశేషముగానున్నది. ౬౦౦ లకుపైగాయిండ్లుకలిగి సుమారు 300 లకుపైగా జనాభాతో విరాజిల్లు చున్న యీ నేలకొండపల్లియందు ఒక్క భాషానిలయముఅయినను తగినరీతిగా పనిచేయ లేకపోవుట చూడయువకుల కార్యదీక్షా లోప మును వెల్లడించుచున్నది.

గ్రంథాలయమున 33౬ గ్రంథములు గలవు. ఆంధ్ర, కృష్ణ, ప్రజాబంధు, రయ్యతు మొదలగు పత్రికలువచ్చుచున్నవి. పత్రికా పఠనమునకైనను వారలు తగుశ్రద్ధ వహించుటలేదని చెప్పుటకు సిగ్గగుచున్నది. ముఖ్య కార్యకర్తలగు అధ్యక్షులు దేశముఖ శ్రీనివాసరావుగారును, కార్యదర్శి డాక్టరు బి-వెంకటేశ్వరరావుగారు ముఖ్యసభ్యు లు పెండ్యాల సత్యనారాయణరావుగార్లు మొద లయినవారు ఇకమీదనైనను తమశక్తి నంతయూ వినియోగించి యీభాషానిలయమును అభ్యున్నతి కి గొనివచ్చుమార్గము నాలోచించవలసియున్న ది_గోలకొండపత్రిక ఆంధ్రకేసరి తెనుగుతల్లి మొ దలగు రాష్ట్రపత్రికలను తెప్పించుట చాలా అవ సరము.

హరిజన పాఠశాల

ఈగ్రామమందొక హరిజన పాఠశాల స్థాపిం చబడి సుమారు పదిహేనుమంది హరిజనవిద్యార్థు లకు విద్య గరపబడుచున్నది. ప్రస్తుతము స్థానిక యువకులగు శ్రీదండెం రంగయ్యగారు ఉపా ధ్యాయులుగా పనిచేయుచున్నారు- కార్యకర్త లుశ్రద్ధవహించుచూ వీరికి సరియైనమార్గముల నా చించుచుండిన బీదహరిజన విద్యార్థులు వ్రాయను చదువను నేర్చుకొనగల్గుదు రనుటకు సందేహము లేదు-సరియైనశాల లేక అవస్థపడుచున్న హరిజ నులస్థితినిగమనించి లోకల్‌ఫండు వారికి మనవి చేసుకొని త్వరలో నీటిసౌకర్యము కల్గునట్లు చేయ వలసిన బాధ్యత కార్యకర్తలదేనని గ్రహింతురు గాక!

ఇట్లు
హరిజనసేవకుడు
యల్లాప్రగడ కృష్ణమూర్తి

ఒట్టివరికి తరీపన్ను తీసుకొనుట

మహబూబనగరం ౫ మహారేవరు ౫౦ ఫ.

యింతకుపూర్వము ఈజిల్లాలో వట్టివరి ఖుష్కీలో చేరివదనిదే ప్రభుత్వమువారు ఖుష్కీపన్ను నే తీసుకొనియుండెడివారు. కాని కొద్దిదినములక్రిందట. మహబూబాదారుగారు కాన్ఫరెన్సులో మహబూబాతాలుకుదారుగారల అభిప్రాయములను తెలుసుకొనినారట వారలలో స్థానిక జిల్లా తాలుకుదారుగారు వట్టివరి యథాపూర్వము ప్రకారమే ఖుష్కీపన్ను నే తీసుకొనవలెనని అభిప్రాయమిచ్చినారట. తక్కినవారు యేమిఅభిప్రాయమిచ్చినారో తెలియదు. కాని కాన్ఫరెన్సులోమాత్రము వట్టివరికి తరీధారానే తీసుకొనవలెనని తీర్మానము చేసినారట కనుకనే తరీధారతీసుకొనుచున్నారు. వట్టివరి సర్కారీనీరులేవగా చెరువునీరు కుంటలనీరుకేవలము మనీరుతో నేపంటఒండును పంటగూడ కష్టముచేసి అతికె దొంత పంటపండునో దాంట్లో(౪) ఆణాల పంటకంటె ఎక్కువపండదు. యితరరతమైన జొన్న మొదలగుధాన్యములవలెనే వట్టివరిపండును. తరీపన్ను తీసుకొనడములో రైతులకుచాలనష్టమగును. కావున దయామయులగు ప్రభుత్వమువారు గమనించి తరీపన్ను తీసికొనక ఖుష్కీపన్నునే తీసుకొనుటకై అజ్ఞలొసంగ గోరుచున్నాను.

ఇట్లు,
ఒక రైతు

సానుభూతి

సికింద్రాబాదు మారుతివీధిలోని శ్రీఆంజనేయ యువజనమందిర సభ్యులు ౫-౭-౪౧శనివారం నాడుసమావేశమయి యీక్రిందివిచారతీర్మానము నంగీకరించినట్లు తెలియజేయుచున్నారు.

"సికింద్రాబాదు లాలాగుడిబజారులో శివభజనసమాజపు సహాయకార్యదర్శిగానుండి, సికింద్రాబాదులోని సర్వఘజనసమాజములందును పాల్గొని తమయమూల్యములగు సలహాల నిచ్చుచు సేవ చేయుచున్న శ్రీశిరిశి బాలారాంగారు తమ చిన్నవయస్సుననే మరణించి సమాజములవారందరికి మనోవిచారముకలిగించినారు, వీరియాత్మకు శాంతినొసంగి, వీరికుటుంబమును కాపాడగలందులకు భగవంతుని ప్రార్థించుచున్నాము."

ఇట్లు
శ్రీ ఆంజనేయ యువజనసంఘము
సికింద్రాబాదు.

జవహరు పండితుని విడుదల జరుగవచ్చును

లండను "డైలీహెరాల్డు" పత్రిక తాలూకు ఇండియావిలేఖకుడు లండనునుంచి తనకువచ్చిన తంతినిబట్టి "జవహరులాలు నెహ్రూగారిని త్వరలో విడుదలచేయుదురు అని లండను రాజకీయవర్గాలవారు గట్టినమ్మకతో నుంటున్నట్లు తెలియుచున్న"దని ప్రకటించెను.

వృద్ధుని వివాహము

సదాశివపేట, ౧౩-౭-౪౧

ఇక్కడి గ్రామజోస్యుడు (పురోహితుడు) అరువై సంవత్సరములుగలవాడు భార్యగతించి ఒక సంవత్సరముకూడ కాలేదు మళ్ళీ వివాహము చేయదలచినాడు అందుకొరకు ధనసంచయమునకు పరిసరగ్రామములకు వెళ్ళి సదాశివపేటలో (౬౦౦) ఆరునూర్ల రూపాయలు జమచేసినాడని చందాలుతీసికొని ధనము ప్రోగుచేయుచున్నాడు.

ఇందులకు ఇక్కడియువకులుకొందరు సత్యాగ్రహముచేయ నాలోచించుచున్నారు.

రష్యాకు విజయంరావలెను

అమెరికా ప్రజల ఆశయములు

జర్మనీరష్యాల విజయవిషయమై న్యూయార్కుపత్రిక ప్రజలఓట్లు తీసికొనినది. అందులో ౧౦౦కి౭౩మంది రష్యా గెలువవలెనని కోరిరి. జర్మనీగెలువవలెనని కోరేవారు ౧౦౦కి౪మాత్రమే యున్నారట. ఎవరుగెలిచినా రష్యాకు సమానమేనని వారు౧౦౦కి౧౭మంది. రష్యా దేశము సామ్రాజ్యకాంక్షకలదిగాదు. జర్మనీకైతే సామ్రాజ్యకాంక్ష యున్నది. రష్యాకుజయమబ్బితే అమెరికాకేమీ కిరాదుఅని, జర్మనీగెలిస్తే బహుశాఅమెరికాపైకి కూడావచ్చునేమోఅని రష్యా జయాభిలాషులు చెప్పేకారణాలు.

సంవత్సరము చందా
... పోలీ రూపాయలు
ఆరుమాసాలకు
... రూపాయలు
బ్రిటిషిండి ...
సంవత్సరం చందా
...
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume 16 | Hyderabad-Dn | Thursday 17th July 1941 | Number 2

"యువకులకు వ్యవసాయిక పారిశ్రామిక శిక్షణఅవసరం"

నిరుద్యోగసమస్యను నిరోధించుటకు మార్గము

మైసూరుమహారాజావారి ఉపన్యాసము

మైసూరు, జూలై ౧౨

నేటిఉదయం మైసూరు విశ్వవిద్యాలయ గజతోత్సవమున స్నాతకోత్సవంలో మైసూరుమహారాజావారు ఉపన్యసించారు. "అనేకదేశాలలో నేడు విద్యాధికనిరుద్యోగులసమస్య అత్యధికప్రమాణంగా పెరిగిపోవుచున్నది. అంతర్జాతీయ శేబరులకునువారు ఈవిషయమును తీవ్రంగా ఆలోచిస్తున్నారు. హిందూదేశంలో ఈవిశ్వవిద్యాలయములను, అనేకఉపనదులతోకలిసి ప్రవహిస్తున్న మహానదులతోపోల్చవచ్చును. ఉత్సాహంకులగుయువకులిందులోకి కొట్టుకొనిరాకుండా అప్పుడప్పుడనేక నిర్బంధములు చేయబడుచున్నవి. అక్కడక్కడ కట్టి ఉపనదులు నిరోధించబడుచున్నవి. అందువల్ల ఆఉపనదులు ఇతరమార్గములకు ప్రవహించుచున్నవి.

దీనిని తొలగించుటకు ఏదోఒకసులభమార్గము సూచించడంఅంతసులభమైనకార్యంకాదు. కాని ఈసమస్య మహాతీవ్రమైనదికనుక దీనికేసులహాచెప్పినా స్వీకరించవలసినదే.

'ఇండియాగవర్నమెంటు ఎడ్యుకేషనలు కమిషనరు ఈమధ్యనే ఇందుకుమించినసలహాను తనఉపన్యాసంలోవివరించారు. భారతీయుల జీవనప్రమాణంహెచ్చి వారందరికి ఎక్కువవిద్యరావాలంటే, వంటలకు పరిశ్రమలకు సరియైనవిస్తృతినిఏర్పరచాలని అయనఅన్నారు. ఇండియాలో ఎన్నో ముడిపదార్థములు లభించగలిగినా వాటినిసరిగా ఉపయోగించగలిగిన విద్యాసంస్థలు బోధించలేదని, అలాంటి అలంకారప్రాయమైనవారుఅన్నారు. ఉన్నతతరగతులలో శిల్పవిజ్ఞానమెంతఎక్కువగాబోధిస్తే అంతలాభంగావుంటుందని అయనచెప్పినారు.

మైసూరుప్రణాళిక

'హిందూదేశంలోవున్న ౧౭ విశ్వవిద్యాలయములలో ఇప్పుడు ౧,౩౪,౦౦౦ మంది విద్యార్థులున్నారు. వారిలో ౪,౩౦౦ మంది మైసూరులోవున్నారు. వీరిలో చాలామంది గవర్నమెంటుఉద్యోగం, వైద్యం, ఉపాధ్యాయత్వం న్యాయవాదివృత్తులలో ప్రవేశిస్తున్నారు.

"మైసూరులో ఆర్థికవృద్ధిపరచగల ఎన్నో ఆధారములున్నవి. ఇందుకై ఒక విశాలమైనవ్యవసాయపారిశ్రామిక ప్రణాళిక తయారైయున్నది. ఇప్పుడు చేయుచేయవలసినపనియేమిటంటే ఈయువకులకు ఆశాఖలయందు మంచిశిక్షణమిచ్చి, వారిని ఫలప్రదమైనమార్గములలోకిత్రిప్పుటయే.

సికిందరాబాదు కె-ఇ-యం- వైద్యాలయం

సికింద్రాబాదులోని, కె.ఇ.యం.వైద్యాలయములో యీసంవత్సరపు ప్రసూతులగురించి ౨౦౩౮మంది ప్రసవించినట్లును, అందు ౨౦౦౩మందికి కవలపిల్లలుకలిగినట్లును వీరందరు (మాతాశిశువులు) ఆరోగ్యంతో సుఖులుగాఉన్నట్లునువైద్యాలయాధికారులు ప్రభుత్వమువారికి పంపుకొనిన రిపోర్టునుబట్టి తెలియుచున్నది.

సావర్కారుజీవితచరిత్రము జప్తు చేయబడుట

౧౦-౧౦-౧౩౫౦ ఫ.

నగరరక్షకశాఖవారు నిన్నటిరోజున సావర్కర్ జీవితచరిత్రమును జప్తుచేసుకొనిరి. ఈ పుస్తకము తెలుగులో సుల్తానుబజారుగ్రంథమాల నుండి ప్రకటించబడినది.

సుల్తానుబజారు ఆర్యసమాజముఎన్నికలు

౧౦-౧౦-౧౩౫౦ ఫ

యిదివరకు సుల్తానుబజారు ఆర్యసమాజపుసంవత్సరాదిఎన్నికలు ౧౧ జూలైనాడు జరగవలసియుండెను కాని కొన్నికారణములవలన ఎన్నికలను ౧౫ ఆగస్టునాడు జరుపుటకు నిశ్చయించబడినవి.

ప్రజాప్రాతినిధ్య పాఠశాల సంఘము

౧౦-౧౦-౧౩౫౦ఫ-

పర్భనిలోజరిగిన విద్యామహాసభవారి తీర్మానముప్రకారము శ్రీయుత శ్రీధర్ నాయకుగారి ఆధిపత్యములో సభజరుపుటకు ౨౭జూలైనాడు గాలిగూడెము శ్రీధర్ నాయకుగారి గృహములో సంఘసమావేశముజరుగును-అందులో నియమావళిపైన చర్చలుజరుగును. తొందరగా ఈసంఘము తాలూకు హైద్రాబాదులోని ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యాభివృద్ధికై పాటుబడగలరు.

ఆంధ్రప్రజాప్రాతినిధ్య పాఠశాల సంఘ స్థాపన

కొన్నిమాసములక్రిందట శ్రీ రాజాబహదుర్ వెంకటరామారెడ్డిగారిగృహమందు హైద్రాబాదులోనిప్రముఖులు విద్యావంతులు సమావేశమై ఆనాడు ఉపసంఘమును ఏర్పాటుచేసి నియమావళిసిద్ధపరచుటకు అయిదుగురుసభ్యులను ఎన్నుకొనియుండిరి-కానియిదివరకు ఆఉపసంఘము ఎంతపనిచేసినదో తెలియరాలేదు. హైద్రాబాదులో సుమారు ఆంధ్రప్రజల ప్రతినిధుల బాలికాబాలికల పాఠశాలలు సుమారు ౨౫౦ కలవు. వీటన్నిటిలో ఒకబాలికల ఉన్నతపాఠశాలతప్పఇతరవన్నియు సక్రమముగాజరుగలేదు. ముందుకైన ఆంధ్రప్రజాప్రతినిధుల పాఠశాలా సంఘము స్థాపించి త్వరగా నియమావళిసిద్ధపర్చి పని ప్రారంభించగలరని ఆశించుచున్నాము-

ఒక ఆంధ్రుడు

డచ్ ఈస్టుయిండీసులో రక్షణసన్నాహములు

అడన్ జూలై ౧౩

డచ్ ఈస్టుయిండీసులో రక్షణసన్నాహములలో, అవసరమైనచో అన్యదేశములకు వెళ్లి యుద్ధముచేయుటకు సన్నద్ధులగు ఒకసైన్యమును తయారుచేయువిషయము అచటి ప్రభుత్వమువారు ఆలోచనచేయుచున్నట్లు బటేవియా రేడియోద్వారా తెలియుచున్నది. ఈవిషయముయొక్క సాధ్యాసాధ్యములు అంతర్జాతీయ పరిస్థితులనుబట్టియుండగలదు. ఈస్టుయిండీసులోయున్న వైమానికులను యుద్ధరంగములకు తర్ఫియతుకొరకై పంపువిషయము ఆలోచనలోయున్నదియుద్ధానుభవముగల వైమానికులనిదివరకేరప్పించినారు- ఆధునికపద్ధతులను నేర్చుకొనుటకుగాను కొంతమంది వైమానికులిదివరకే వివిధ యుద్ధరంగాలకు పంపబడినారు.

జర్మనీ,ఆసుపత్రిఓడల నుపయోగించుటకు వీలులేదు

హేగ్ ఒడంబడిక వర్తింపచేయ బడదు

బాల్టిక్ మరియు ఆర్కిటిక్ సముద్రాలలో తాము ఆసుపత్రిఓడలను హేగ్ ఒడంబడికననుసరించి ఉపయోగించుకొంటామని రష్యాను జర్మనీ కోరినదికాని రష్యాఅందుకుఒప్పుకొనలేదు, దానికికారణము "జర్మనీకిఅంతర్జాతీయ సంధుల్ని, ఒడంబడికను భగ్నముచేయుటపరిపాటి అయిపోయినది. అందువలన హేగ్ ఒడంబడికనుగూడ పరిపాలించునన్న నమ్మకము సోవియట్ ప్రభుత్వమునకులేదు" అనిలిట్వినాఫ్ తెలియజేశారు, యిదివరలో అంతర్జాతీయధర్మసూత్రాలకు వ్యతిరేకముగా వైద్యసహాయపు ఓడలపైజర్మనులు ఘోరంగులను పెంచినారనియు, అందుకునిరసన తెలుపబడినదనియు మాలటోవ్ గారు ప్రకటించినారు, మిలిటరీ ప్రయోజనములకై వైద్యసహాయపు ఓడల నుపయోగించుకొనుటకై జర్మనీయిట్టి ఎత్తులు వేయుచున్నదని భావింపబడుచున్నది.

వినోబాభావేసత్యాగ్రహం

మూడవసారినిర్బంధము

ఈపంచిశలోనే స్థలాంతరములో లోకడమాకువచ్చినవార్తలనుబట్టి జూలయి ౧౪ తేదిఉదయం గాంధీమహాత్ముని ఆదేశానుసారం వినోబాభావేగారు సత్యాగ్రహంచేయనున్నట్లు ప్రకటింపబడినది.

ఇప్పుడే మళ్లీఒకక్రొత్తవార్తచేరినది. ఏమనగా మహాత్ముని ఆదేశానుసారం ౧౪ తేదీఉదయము నిర్ణీతస్థలంలో సత్యాగ్రహంచేసి పోలీసువారిచే నిర్బంధింపబడినట్లు తెలియుచున్నది.

ఐస్‌లాండు ఆక్రమణను గురించి బర్లినులో సమాలోచనలు

హిట్లరు క్రొత్తవాదము

జూరిచ్, జూలయి౧౪:-

ఐస్‌లాండు ఆక్రమణనుగూర్చి బర్లిను రాజకీయవాయకులు మంతనములు చేయుచున్నారు. పశ్చిమయూరపు రాజ్యములలో నున్న చాలమంది జర్మనురాయబారులు ఈవిషయమై చర్చించుటకు బర్లినువచ్చియున్నారనితెలపబడుచున్నది. ఐరోపాదేశస్థులుకలిసి అమెరికాను ప్రతిఘటింపవలెనని జర్మనుప్రచారములో ఒకక్రొత్తవాదము ప్రారంభింపబడినది. ఐరోపాకు ప్రబలశత్రువు అమెరికాయని చెప్పబడుచుండుటచే ప్రస్తుతము బ్రిటనుశత్రుత్వము వెనుకపడిపోయినది.

మోటారు పన్ను హెచ్చింపను

హైద్రాబాదు నవాసేవర్ ...

ప్రభుత్వప్రకటన శాఖవారిట్లు తెలుపుచున్నారు- పెట్రోలుధరమరింతపెరుగుటచేతను మరియు యుద్ధకాలమందుమోటారులకునవయుసామానుమరియు యితరసామానులధర పెరుగుచుండుటనుపైకారణములననుసరించి ఒకటవజూలాయి ౧౯౪౧నుండి మోటారుపన్నును హెచ్చించుటకై ప్రభుత్వమువారు చేయుచున్న ఆలోచనవిరమింపబడినది.

పంచోలి ఆర్టు పిక్చరువారి

ఖజాన్చి

నా లు గ వ వా ర ము

మీరిదివరలో చూడని హాస్యముతోగూడి కడుపుబ్బ నవ్వించు ఈనేత్ర మును చూచు అవకాశము పోగొట్టుకొని చారించక త్వరపడుడు!

నిషాత్ సినిమా

(పూర్వపు సెంట్రలు)

గోలకొండ డైరీ

౧౯ మహాశేవరుకు సిద్ధమగును

సుమారు ౧౫౦పుటలు 'విజ్ఞానవిషయాలు ... హక్కులు, భాషావిషయాలు, పం... గం, ఇంకాచాలా క్రొత్తసంగతులుచేర్చి చ... పెంచి వ్రాయబడినవి.

కాగిదాలధర రెండంతలైనను క్యాలికోబైండు డైరీ ౧కి వెల ౧౪ అణా

అందరికినీ ఒకేధర.

బైండుచేయని డైరీధర

ప్రతి. ౧కి ౧-౨అణాలు

సగముచర్మము కాలికోబైండుధర ౧-౪-

పూర్తిబైండు ధర ౨-౨-౦

సగముచర్మము పూర్తిచర్మము రీలు కావలసినవారు ప్రత్యేకముగా పిరేసిద్ధంచేయించబడును.

మేనేజరు

గోలకొండపత్రికాలయము

స్త్రీలకు ఖైదు

జర్మనీకి దక్షిణాఫ్రికావారి హెచ్చరిక

దక్షిణాఫ్రికా స్త్రీలను కొంతమందిని జర్మ... లోనిర్బంధము నందుంచినారని తెలిసినందు... దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు, వారినితక్షణ... విడుదలచేయవలసినదనియు, అట్లుచేయని... దక్షిణాఫ్రికాయందున్న జర్మనీస్త్రీలవిషయ... న ... కఠినమార్పుకొనవలసివచ్చుననియు ... ర్మనుప్రభుత్వమువారు హెచ్చరికనుపంపిరి.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A.B.L.